RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :153 శుక్రవారం , జనవరి 30, 2026, పేజీలు -20 వెల :5/-

## అదృష్టంతో విజయం వరించదు



-కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం

-గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం

-హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో -మిగతా2లో


## పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

- స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానం అవలంబిస్తున్న తెలంగాణ
- నివాస ప్రాంతాల్లోని పరిశ్రమలతో భద్రత, ఆరోగ్య ప్రమాదాలు
- గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు
- త్వరలో గాలి నాణ్యత డాష్ బోర్డులను ప్రారంభిస్తాం
- కాలుష్య ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాలు
- గాలి నాణ్యత సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అందుకే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి -మిగతా2లో

## ఛత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోల మృతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఛత్తీస్‌గఢ్ మరోమారు రక్తమోడింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లా దక్షిణ భాగంలోని అడవీ ప్రాంతంలో 2

## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ



కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ -మిగతా2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు

నేటి మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడి





తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. -మిగతా2లో

## ఇప్పటికే 80 లక్షల మంది దర్శనం





-రాత్రికి కోటికి మించే అవకాశం

-శాశ్వత అభివృద్ధికోసం మరో 41 ఎకరాల భూసేకరణ

-శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మౌళిక సదుపాయాలు

-జంపన్నవాగునిరంతరంగా పారేలా చర్యలు

-మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్కల వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, గురువారం దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని -మిగతా2లో





## మున్సిపల్ ఫిర్యాదులపై ఇసి యాప్ ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదులు చేయడానికి ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా సులభంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అలాగే.. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయొచ్చని ఎస్ఈసీ పేర్కొంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల 2

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు



-ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ

-రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి : పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. -మిగతా2లో

## అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదు

టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐల విషయంలో జాగ్రత్త పడాలి కేంద్రాన్ని హెచ్చరించిన ఆర్థిక సర్వే

వివరాలు2లో

## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు

కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అశ్రు నయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి -మిగతా2లో

## హైదరాబాద్‌లో హైడ్రా కొరడా

అగ్నిమాపక నిబంధనలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా

జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ నీరూస్ షోరూంను సీజ్ చేసిన అధికారులు

నాంపల్లిలో మరో ఫర్నిచర్ షోరూంకు కూడా తాళం

నాంపల్లి దుర్ఘటన తర్వాత తనిఖీలు ముమ్మరం

ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ నగరంలో అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. ఇటీవల నాంపల్లిలో జరిగిన 2



## హెచ్-1బీ వీసాల దుర్వినియోగం

విచారణకు దిగిన టెక్సాస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి :హెచ్-1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్‌టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు,నియామక విధానాలకు -మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నినాదం
GENERAL NEWS

## అదృష్టంతో విజయం వరించదు

-మొదటిపేజీ తరువాయి : విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

## ఛత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోల మృతి

-మొదటిపేజీ తరువాయి : ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఎకె47 రైఫిల్, 9ఎంఎం పిస్టల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు. జనవరి 3న బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పద్నాలుగు మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో సుమారు 22మంది మావోయిస్టులు మరణించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

-మొదటిపేజీ తరువాయి : ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కేసీఆర్ ఈ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది.

## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

-మొదటిపేజీ తరువాయి : ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఫిర్యాదులపై ఇసి యాప్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి : అలాగే.. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయొచ్చని ఎస్ఈసీ పేర్కొంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. మొత్తం 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్లకు అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 11వ తేదిన పోలింగ్ జరగనుంది, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## హెచ్-1బీ వీసాల దుర్వినియోగం

-మొదటిపేజీ తరువాయి : ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్-1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు కుంది. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్-1బీ వీసాల జారీ దుర్వినియోగం అవుతోందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు.2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.౹

## అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదు

-మొదటిపేజీ తరువాయి : వస్తువులు, సేవల విషయంలో అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. మరీ ముఖ్యంగా టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐ, ట్రేడ్ కంట్రోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. లేదంటే అమెరికా, చైనా దేశాల మధ్య భారత్ క్రాస్ ఫైర్ అవ్వక తప్పదని తెలిపింది. కేంద్ర బడ్జెట్ 2026 - 27 సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో 'ది ఎకనామిక్ సర్వే 2025 - 26' భారత్‌ను హెచ్చరించింది. అమెరికా, చైనాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఎకనామిక్ సర్వే ప్రకారం.. ప్రపంచ రాజకీయాల్లో చైనా, అమెరికా దేశాల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. చైనాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని అమెరికా.. అమెరికాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని చైనా పావులు కదుపుతున్నాయి. అమెరికా ఆధిపత్యం సాగిస్తున్న రంగాలపై చైనా దృష్టి సారించింది. అమెరికా కూడా అదే పని చేస్తోంది. ఒకే విధమైన ఆలోచనలు ఉన్న దేశాలను కలుపుకొని సెక్యూర్ ఏఐ ఎకోసిస్టమ్‌ను తయారు చేయాలని అమెరికా చూస్తోంది. సాధారణంగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, క్రిటికల్ ఏపీఐలు, సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో ఆధిపత్యం కొనసాగిస్తున్న దేశాలే ప్రపంచ రాజకీయాల్లో పవర్‌ను కలిగి ఉంటాయి. భారత్ ఈ రెండు దేశాలపై ఆధారపడటం తగ్గించాలి.

# పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి : ఈ సదస్సు స్పష్టమైన, ఉన్నత లక్ష్యం ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం స్వచ్ఛమైన గాలి అన్నారు. నేడు తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటి, హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగింది, ఈ అభివృద్ధి మనకు గర్వకారణం అని తెలిపారు.అదే సమయంలో ఇది మనపై బాధ్యతను కూడా మోపుతుంది అన్నారు. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను ఎదురెదురుగా నిలబెట్టలేం, అవి చేతులు కలిపి ముందుకు నడవాలి అని డిప్యూటీ సీఎం అన్నారు.÷ఎస్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోందనీ తెలిపారు. అదే సమయంలో జలాశయాల పునరుద్ధరణ, సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపై కూడా తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ఎందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతి కాదు, అది కేవలం ఆలస్యమైన నష్టం మాత్రమే అని వివరించారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు,అది ప్రజారోగ్య సూచీ, అది ఉత్పాదకత సూచీ మరియు అది ఆర్థిక సూచీ కూడా అన్నారు.2024 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ రిపోర్ట్' సహా ప్రపంచ స్థాయి అధ్యయనాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపుతున్నాయి అని తెలిపారు. నేడు గాలి కాలుష్యం, అధిక రక్తపోటు తర్వాత, ప్రపంచంలో మరణాలకు రెండో ప్రధాన కారణంగా మారిందనీ, ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా అకాల మరణాలకు ఇది కారణమవుతోంది అన్నారు. ఇది మన పిల్లలను, వృద్ధులను, పని చేసే జనాభాను తీవ్రంగా ప్రభావితం చేస్తోందనీ అన్నారు. ప్రపంచ బ్యాంక్ అధ్యయనం ప్రకారం, గాలి కాలుష్యం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా నాలుగు ట్రిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లుతోంది, అందుకే శు భ్రమైన గాలి గురించి మాట్లాడినప్పుడు, మనం మనుషుల జీవితాల గురించి,ఆర్థిక బలంపై, సామాజిక శ్రేయస్సు గురించి మాట్లాడుతున్నాం అన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటిగా ఇప్పటికే గుర్తింపు పొందింది, ఇది మనందరికీ గర్వకారణం,కానీ అదే సమయంలో మన నగర వ్యవస్థలు కూడా అంతే వేగంగా పరిపక్వం చెందాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాధారితమైన, శాస్త్రీయమైన విధానాన్ని అనుసరిస్తోంది అందులో భాగంగా మొదటి అంశం పర్యవేక్షణ అన్నారు. 2024లో గాలి నాణ్యత పర్యవేక్షణ నెట్‌వర్క్‌ను రెట్టింపు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు చేశాం. దీని ద్వారా రియల్‌టైమ్, విశ్వసనీయ డేటా అందుతుందని తెలిపారు.2025లో రాష్ట్ర గాలి శుభ్రత కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. వాహనాలు, రోడ్డు ధూళి, నిర్మాణాలు, పరిశ్రమలు, బహిరంగ దహనం వంటి ప్రధాన కాలుష్య మూలాలను ఈ ప్రణాళిక పరిష్కరిస్తోంది. ఇది ఇప్పటికే అమలులో ఉందనీ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలు అందిస్తున్నాం. ఈ-బస్సులు, మెట్రో విస్తరణ ద్వారా ప్రజా రవాణాను బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ మౌలిక వసతులు నిర్మిస్తున్నాం. పాత, కాలుష్యకర వాహనాలను తొలగించేందుకు రిజిస్టర్డ్ వాహన స్క్రాపింగ్ కేంద్రాలను ప్రారంభించాం అని వివరించారు. పరిశ్రమల ఉద్గారాలను నిరంతర పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా కాలుష్య నియంత్రణ మండలి సర్వర్లకు అనుసంధానించామని. శు భ్రమైన ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, అలాగే నియమావళి అమలును కఠినతరం చేస్తున్నాం అని భట్టి వివరించారు. 2025 పునరుత్పాదక శక్తి విధానం ద్వారా 2030 నాటికి సౌర, గాలి, గ్రీన్ హైడ్రజన్ ద్వారా 20,000 మెగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించాం. ఇది కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు సుమారు 32 శాతం కాలుష్యానికి కారణమవుతున్నాయని ప్రజెంటేషన్ వెల్లడించిందనీ తెలిపారు. నేరుగా వచ్చే ధూళి కణాలపై నియంత్రణ ఉన్నప్పటికీ, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ వంటి ఇతర కాలుష్యాలపై మరింత దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం ఉదాహరణగా మనం చూశాం. ఒకప్పుడు నగర చివరన ఉన్న పరిశ్రమలు నేడు నివాస ప్రాంతాల మధ్య ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు ఆర్‌ఆర్‌ఆర్ లోపల అనేక ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఉన్నాయి అన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భద్రత, ఆరోగ్య పరంగా తీవ్రమైన ప్రమాదాలను సృష్టిస్తుంది అని పేర్కొన్నారు. నివాస ప్రాంతంలో జరిగే పరిశ్రమల ప్రమాదం పెద్ద విపత్తుగా మారవచ్చు అన్నారు. కాబట్టి పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ, జోనింగ్ సంస్కరణలు, మెరుగైన భూ వినియోగ ప్రణాళికలను తీవ్రంగా పరిశీలించాలి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే గాలి నాణ్యత డ్యాష్‌బోర్డును త్వరలో ప్రారంభించాలని భావిస్తున్నాం అని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కాలుష్య ఫిర్యాదులకు వేగంగా స్పందించేందుకు ప్రత్యేక చర్యల బృందాలను ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తాం, ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆ కేంద్రాలను విస్తరిస్తాం అన్నారు.ఈ సదస్సు జాతీయ, అంతర్జాతీయ నిపుణులను ఒక వేదికపైకి తీసుకొచ్చింది. వారి అనుభవం, డేటా, ఆవిష్కరణలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. సంబంధిత శాఖలన్నీ ఈ ఉత్తమ విధానాలను తెలంగాణ అవసరాలకు అనుగుణంగా అధ్యయనం చేసి అమలు చేయాలని కోరుతున్నాను అని తెలిపారు.

# ఇప్పటికే 80 లక్షల మంది దర్శనం

-మొదటిపేజీ తరువాయి : భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ పక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. క్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యత ను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప?లక్నవరం?జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.నివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

-మొదటిపేజీ తరువాయి : బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ÷రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శు భసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## హైదరాబాద్‌లో హైడ్రా కొరడా

-మొదటిపేజీ తరువాయి : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని నీరూస్ షోరూంలో తనిఖీ చేయగా తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులతో పాటు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రూఫ్ షెడ్‌లో కూడా భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ లేకపోవడం, మంటలను ఆర్పే పరికరాలు సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పై అంతస్తులను గోదాముగా, వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వెంటనే షోరూంను సీజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నిచర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇటీవల ఐదుగురి మృతికి కారణమైన ప్రమాదం జరిగిన రోడ్డులోనే ఉన్నప్పటికీ ఈ షోరూంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ఆరు అంతస్తుల భవనంలో మెట్ల మార్గాన్ని కూడా మూసివేసి ఫర్నిచర్ నిల్వ ఉంచడం, కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడంతో ఈ షోరూంను కూడా సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ రెండు షోరూంల వద్ద 'ఫైర్ అన్ సేఫ్' బోర్డులను ఏర్పాటు చేసి, హైడ్రా ఫెన్సింగ్ వేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నగరంలో ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలను కోరారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 లేదా తన వాట్సాప్ నంబర్ 7207923085కు ఫొటోలు, వీడియోలతో సహా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

-మొదటి పేజీ తరువాయి : ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఏపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.

# శివయ్య సేవలో ఎమ్మెల్యే... కేపీ వివేకానంద

- చిన్న శ్రీశైలంలో ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ
- శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం వంటశాలడైనింగ్ హాల్‌కు శంకుస్థాపన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి29 :

గాజుల రామారం డివిజన్ పరిధిలోని నల్లగుట్టలో ఉన్న ప్రసిద్ధ శ్రీ భ్రమరాంభ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, ఫిబ్రవరి 1వ తేదీన నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. అంతకుముందు ఎమ్మెల్యే శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో భక్తులకు కల్పించాల్సిన మౌళిక వసతులపై ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు ఎమ్మెల్యేకి పలు సమస్యలను విన్నవించారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భ్రమరాంభ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు భక్తులందరి పై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. 25 సంవత్సరాల క్రితం కొద్ది మంది శివ స్వాములతో గురుస్వామి, ఆలయ ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన శివదీక్ష, నేడు 108 మంది స్వాములు దీక్ష తీసుకునే స్థాయికి ఎదగడం గర్వకారణమని తెలిపారు. ఈ ఆలయం భక్తుల విశ్వాసంతో పాటు క్రమంగా అభివృద్ధి చెందుతూ ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని, దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న వంటశాల, డైనింగ్ హాల్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ వసతులతో భవిష్యత్తులో జరిగే శివదీక్షలు, మహాపూజ కార్యక్రమాల్లో భక్తులకు మరింత సౌకర్యం కలగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాది లాల్, సురేష్ రెడ్డి, లవీర్ రెడ్డబోయిన, కృష్ణా రెడ్డి, యాదమ్మ, రాజు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, తారా సింగ్, బోయిని మహేష్, ప్రభుదాస్, ప్రసాద్, శివా నాయక్, గౌస్‌తో పాటు పలువురు శివ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ నవ చండీ యాగం

నిజామాబాద్ బ్యూరో, జనవరి 29, తెలంగాణ పత్రిక

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీన నిజామాబాద్ దుబ్బా రోడ్డులోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నవ చండి యాగం నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షులు మద్దకూరి సాయిబాబు తెలిపారు.లోక కళ్యాణర్థం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా పాడిపంటలు సమృద్ధిగా పండేలా అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని చండీ యాగం నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాయిబాబు కోరారు. అలాగే ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో ముఖ్యమైన సేవ అనాథ శవానికి అంత్యక్రియలు అన్నారు. ఇప్పటి వరకూ 157 అనాథ శవాలకి అంత్యక్రియలు పూర్తి చేసినట్టు తెలిపారు, శాస్త్రాల్లో చెప్పినట్టు ఒక్క అనాథ శవానికి అంత్యక్రియలు చేస్తే అశ్వమేధ యాగంతో సరిసమానమని ఇప్పటి వరకూ ఇందూరు యువత చేసిన అంతిమ సంస్కారాలు ఎన్నో యాగాలతో సమానమని అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 6 గంటలకు గణపతి పూజతో మొదలై మండపరదన,శివ పార్వతుల కళ్యాణము, శివ రుద్రబిశేకం, సామూహిక




కుంకుమార్చన, చండీ హోమం, పూర్ణాహుతి, అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు కావున ఇందూరు జిల్లా ప్రజలందరూ తప్పకుండా నవ చండీ యాగంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాల బాలకిషన్, మద్ది గంగాధర్, రాజేష్ శర్మ, యువి ఫౌండేషన్ ఫౌండర్ దొడ్డి సుజన్ కుమార్, కనకయ్య, రంజిత్ , ఉమేష్ ,దర్శనం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ





- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రంలో పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 29, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు.ముందుగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, హెల్ప్ డెస్క్, అభ్యర్థుల కోసం చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కులం ధృవీకరణ పత్రాల మంజూరులో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సిరిసిల్ల తహసీల్దార్ కు ఆదేశించారు. ఈ నెల 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. సిరిసిల్లలో 39 వార్డులకు సంబంధించి.. 13 మంది ఆర్ఓలు, 13 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించా మని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. జనరల్ అభ్యర్థులకు ఎన్నికల డిపాజిట్ రూ. 2500, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ. 1250 ఉందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

మామడ మండల్ రిపోర్టర్ తెలంగాణ పత్రిక జనవరి 29




నిర్మల్ జిల్లా మామడ మండలం ఇటీవల జరుపుకున్న 77 వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా మామడ మండల ఉత్తమ ఎమ్మార్వోగా అవార్డు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది అందుకున్న మామడ మండల్ ఎమ్మార్వో శ్రీనివాస్ రావు గారిని గురువారం ఎమ్మార్వో ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి శాలువతో సత్కరించడం వారు మాట్లాడుతూ ఎమ్మార్వో మండలానికి చేసిన పనులను ప్రజలకు ఎప్పుడూ మర్చిపోరని అన్నారు మండలంలో ఎప్పుడు అందుబాటులో ఉంటూ మండలానికి మంచి సర్వీస్ అందించినందుకు సార్కు తగిన గౌరవం దక్కడం మాకు చాలా సంతోషకరం అని అన్నారు ఈ కార్యక్రమంలో సల్కం శేఖర్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

## చౌదరిగుడలో నీటి కష్టాలను తీర్చిన సర్పంచ్ మల్లలం లక్ష్మీ లింగం



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో మంచినీటి సరఫరా జరిగే బోర్లు కాలిపోవడంతో వాటి స్థానంలో కొత్త మోటార్లను చౌదరిగుడ గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏర్పాటు చేశారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్యలు రాకుండా ఆయా ప్రాంతాలలో బోరు వేసి మోటారు దింపి నీటి కష్టాలను తీర్చినట్లు తెలిపారు. ఇంద్రా రెడ్డి కాలనీలో మంచి నీరు బోరు కాలిపోవడంతో కొత్త బోరును బిగించి కాలనీవాసులకు నీటి సమస్య లేకుండా చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న మిగతా సమస్యలన్నిటిని తొందరలోనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నీటి సమస్య తీరిపోవడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్చలం మోహన్ రావు, నాయకులు బక్క రాజు, బక్క సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగికి సన్మానం



ముధోల్:29జనవరి(తెలంగాణ పత్రిక)

గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ముధోల్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఉత్తమ ఉద్యోగి అవార్డును పొందారు. గురువారం ముధోల్ గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలుచోట్ల ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి, శిథిలావస్థ చేరిన సిమెంట్ స్తంభాలను తీసివేయాలని విన్నవించారు. దీంతోపాటు ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి నిబంధనలు లేకుండా విద్యుత్ కలెక్షన్లను మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో నిరంతరంగా విద్యుత్ సమస్యలు లేకుండా కృషి చేస్తానని ఏఈ హామీని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డం సుభాష్,లవన్, జేబాజి నవీన్,రాజు తోపాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాలూర మండల తహసిల్దార్ శశిభూషణ్ కు ఘనంగా సన్మానం.



తెలంగాణ పత్రిక జనవరి 29:సాలూర మండలం

సాలుర మండల తహసిల్దార్ శశిభూషణ్ ఉత్తమ సేవలను అందిస్తున్నందుకు గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందించినందుకు గాను బుధవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు తహసిల్దార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. వారి ఉత్తమ సేవలు ఇదేవిధంగా నిరంతరం కొనసాగాలని కోరారు. గతంలో వరదలు వచ్చి మంజీరా పరివాహక ప్రాంతాలు మునిగిన సమయంలో తహసిల్దార్ పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజలకు సేవలను అందించిన సందర్భాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చందుర్ సాయి రెడ్డి, గంగారం, బచ్చు రాజు, మైదాపు గంగాధర్, మధు పటేల్ శివ, దత్తు, నాయకులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి భవనానికి భూమి పూజ చేస్తున్న గ్రామ సర్పంచ్

మామడ మండల్ రిపోర్టర్ తెలంగాణ పత్రిక జనవరి 29



నిర్మల్ జిల్లా మామడ మండలం లోని ఆరేపల్లి గ్రామంలో గురువారం నూతనంగా అంగన్వాడి కొరకు 12 లక్షల రూపాయలతో ఎన్ఆర్ ఈ జీఎస్ నిధులతో నిర్మిస్తున్న భవనానికి భూమి పూజ గ్రామ సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య చేయడం జరిగింది వీరితో పాటుగా ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్ పి ఆర్ ఏ ఈ సంజయ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# మార్చాల గ్రామానికి రెండో విడతలో 70 ఇందిరమ్మ ఇళ్లు

**– కల్వకుర్తి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు జి. భారతమ్మ..**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 29

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రెండో విడతలో 70 ఇందిరమ్మ ఇళ్లు రావడం జరిగింది అని ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు జి.భారతమ్మ తెలిపారు. మొదటి విడతలో మార్చాల గ్రామానికి 30 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు, అందులో 25 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నయని,మార్చాల గ్రామానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి పెద్దపీట వేసి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ముందుకు వచ్చారని ఎమ్మెల్యే కసిరెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుపేదలకు ఉచితంగా సొంతిల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారని తెలంగాణ రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

# హ్యాపీ బర్త్ డే బాస్ అంటూ అభిమానుల ప్రేమలో తడిసిన శ్రీకాంత్ రెడ్డి, జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 29,(తెలంగాణ పత్రిక)

హ్యాపీ బర్త్ డే బాస్ అంటూ అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషుల నినాదాలతో శ్రీకాంత్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఆత్మీయంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సన్నిహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్నేహంతో మమేకమై, కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచే మిత్రుడిగా శ్రీకాంత్ రెడ్డి, సంపాదించుకున్న ఆదరణ ఈ వేడుకల్లో స్పష్టంగా కనిపించింది. అభిమానుల ప్రేమ, మిత్రుల ఆత్మీయత, శ్రేయోభిలాషుల ఆశీస్సులు ఆయనకు మరింత బలంగా నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, స్నేహితుల పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సహృదయత భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది..

# కొనసాగుతున్న సమ్మక్క -సారలమ్మ జాతర



ముధోల్,జనవరి29(తెలంగాణ పత్రిక):

ముధోల్ ఎడ్ బిడ్ తాండలో సమ్మక్క- సారలమ్మల జాతర కొనసాగుతుంది. గురువారం సమ్మక్క వనం నుండి గద్దెపైకి చేరుకోని భక్తులకు దర్శనమిచ్చారు.రెండో రోజైన గురువారం సమ్మక్క అమ్మవారు గద్దె పై చేరుకుంది. సమ్మక్క - సారల మ్మ భక్తులు మొక్కులను తీర్చుకొని నిలువెత్తు బంగారం (బెల్లం) ఓడి బియ్యం, మేకలు, కోళ్లతో భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. దీంతో పోతరాజు మేకను గావ్ పట్టారు. సమ్మక్క సారలమ్మను భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. జాతర ప్రారంభమై రెండు రోజులు కావడంతో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో రావ డంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.ఈ సందర్భంగా దేవాదా య స్థా పకులు రేణుకమ్మ బోనా లను సమర్పించి దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్ కుమార్ అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంత రం వారు మాట్లాడుతూ సమ్మక్క సారల మ్మ జాతర కు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. భక్తులు అమ్మవార్లకు కోరిన కోరికలు తీరడం తో తమ మొక్కులను చెల్లించుకుని పాపలతో చల్లంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను బందోబస్తు పరిశీలించిన డి.ఎస్.పి సత్తయ్య గౌడ్

సంగారెడ్డి జనవరి 29 తెలంగాణ పత్రిక...

సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ ఏర్పాట్లను గురువారం పరిశీలించిన డి.ఎస్.పి సత్తయ్య గౌడ్. మున్సిపల్ నామినేషన్లను మూసే వరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ కార్యాలయాలు వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు కొనసాగుతుందని ఆయన తెలిపారు. మీడియా వాళ్ళను కూడా లోపలికి అనుమతించకుండా ఓన్లీ నామినేషన్ వేసే వాళ్ళని లోపలికి అనుమతించడం జరుగుతుందని సత్తయ్య గౌడ్ తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రతి మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తులు చేసుకునే వారికి వెలుసుబాటు కల్పించేలా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఎప్పుడైనా మున్సిపల్ ఆఫీసులో పారాలు నింపరాని వారికి నింపించే పద్ధతిలో ఉండేవారు ప్రస్తుతం ఇప్పుడు నింపాలంటేనే విసుకు చెందే ఉద్యోగస్తులు ఉన్నారు ఏం చేయాలో అర్థం కాక అస్తవ్యస్తంగా నింపి పత్రికలను సమర్పించడం జరుగుతుంది. ఇలాంటి అప్పుడు మున్సిపల్ కమిషనర్ చేయవలసిన పనులు తప్పుదోవ పడుతున్నాయని తెలియడం జరుగుతుంది. కూర్చుండడానికి సీట్లు లేవు, పారాలి నింపే వారికి టేబుల్స్ లేవు. మీడియా ప్రతినిధులకు కుర్చీలు లేవు. వచ్చిన వారికి మంచి నీళ్లు లేవు. దుర్భరమైన సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం ఏమైతుందో ఏమో అర్థం కాని పరిస్థితిలో ఉందని తెలపడం జరుగుతుంది. కనీసం త్రాగునీరు లేకుండా ఎలా ఉంటారు



మీడియా వారికి కుర్చీలు లేకుండా ఎలా ఉంటారు వారికి త్రాగునీరు లేకుండా ఎలా ఉంటారు అనే దిశలో ఆలోచిస్తే మీడియా మాతో ఏం పని అనే విధానంలో కాంగ్రెస్ పార్టీ నడుపుతున్న విధానమే దీనికి ప్రతి చర్య అని తెల్పడం జరుగుతుంది. ఇకనైనా మున్సిపల్ చైర్మన్ తెలుసుకొని అవకాశాలను వినియోగించుకోవాలని తెలియజేస్తున్నారు ప్రజలు.

# కేసీఆర్‌కు నోటీసులు అంటే యావత్ తెలంగాణకు నోటీసులే

**– రేవంత్ రెడ్డి అభద్రత, డైవర్షన్ పాలిటిక్స్ కు నిదర్శనమే సిట్ నోటీసులు**

**– మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్ బ్యూరో, జనవరి 29, తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉద్యమ శిఖరం, తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన, కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.. తెలంగాణకు ప్రతిరూపం కేసీఆర్. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే యావత్ తెలంగాణ సమాజానికే నోటీసులు ఇచ్చినట్టేనని ఆయన అభిప్రాయ పడ్డారు. ఉద్యమ నాయకుడిగా, రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లో తీవ్ర అభద్రతా భావం పెరిగిపోయిందని, తన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో కప్పిపుచ్చుకునేందుకు సిట్‌లు, కమిషన్ల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపుతున్నారని మండి పడ్డారు. మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజలను కన్ఫ్యూజ్ చేయాలన్న దురుద్దేశంతోనే ఈ నోటీసుల డ్రామా చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదు కానీ.. పూటకో డైవర్షన్ డ్రామాలు చేస్తూ రేవంత్ రెడ్డి కాలం గడుపుతున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకపూరిత, పిల్ల చేష్టలతో కూడిన పాలనలో ప్రభుత్వ సంస్థలు స్వతంత్రత కోల్పోయి కేవలం కీలుబొమ్మలుగా మారాయనీ తప్పుబట్టారు. తెలంగాణ చరిత్రను లిఖించిన నాయకుడు, రాష్ట్రాన్ని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన కేసీఆర్ వ్యక్తిత్వానికి, ప్రతిష్టకు రేవంత్ రెడ్డి పిల్ల చేష్టలతో మలినం అంటించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి కక్షసాధింపు చర్యలు చివరికి ఆయనే ప్రజల్లో నవ్వులపాలవుతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను వ్యక్తిగత రాజకీయ అవసరాల కోసం దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని, సిట్‌లు, కమిషన్ల పేరుతో రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలైన స్వభావాన్ని బయటపెడుతోందన్నారు. తెలంగాణను ఆత్మగా భావించే ఉద్యమ



కొండ కేసీఆర్‌ను ఈ సిట్ నోటీసులు ఏమీ చేయలేవని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి రేవంత్ రెడ్డి రాజకీయ సమాధిని తానే నిర్మించుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సిట్‌లు, కమిషన్లు, అక్రమ కేసులతో కేసీఆర్‌ను ఏమీ చేయలేరని, తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎండగడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు..

# గీతంలో భారత సాహిత్య సంస్కృతుల పై చర్చాగోష్ఠి





**-దేశ నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రసిద్ధ ప్రొఫెసర్లు**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 29 తెలంగాణ పత్రిక

గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సందర్భంలో సాహిత్యం, భావజాలం, సంస్కృతి, సామాజిక పరివర్తనపై విమర్శనాత్మక చర్చల కోసం ప్రముఖ పండితులు, విద్యావేత్తలను ఈ సింపోజియం ఒకచోట చేర్చింది. 'వలసవాద, ప్రారంభ ఆధునిక భారతదేశంలో సాహిత్యం, భావజాలం, సామాజిక ప్రతిఘటన' అనే అంశంపై అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన డాక్టర్ అమన్ దీప్ కౌర్, డాక్టర్ జగ్వీర్ సింగ్ లతో పాటు గీతం అధ్యాపకుడు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్ ఉపన్యసించారు. 'కులాన్ని పున:నిర్వచించడం: 1872 నాటి ఒక తెలుగు నవల' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ అల్లాడి ఉమ, ప్రొఫెసర్ ఎం.శ్రీధర్ కీలకోపన్యాసాలు చేశారు. ఒక నవల ఒకే సమయంలో కల్పితంగా, చారిత్రకంగా ఎలా ఉండగలదో ప్రొఫెసర్ శ్రీధర్ వివరించారు. శతాబ్దాలుగా ప్రబలంగా ఉన్న కుల వ్యవస్థను అది చిత్రించడంలో దాని చారిత్రకత ఉందని, అయితే శ్రీరంగరాజు అనే విజయనగర రాజు లేకపోవడంలో దాని కల్పిత అంశం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. సోనాబాయి ఒక లంబాడా అమ్మాయి నుంచి నాయక కుటుంబ సభ్యురాలిగా మారడం కూడా వాస్తవికతను కల్పితంగా పునర్నిర్మించడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కథ ఎంపిక సూచించేదేమంటే, ఆమె లంబాడా మహిళగానే ఉండి ఉంటే, ఆనాటి కుల వివక్షతో నిండిన సమాజం ఈ నవలను అంగీకరించి ఉండేది కాదని, అయితే, అంటరాని కులాల పట్ల నవలా రచయిత వైఖరిని విమర్శించవచ్చన్నారు. ఈ విధంగా ప్రొఫెసర్ శ్రీధర్ సాహిత్యంలో ఆధునికత గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తి, హిందూ సమాజ వ్యవస్థకు కేంద్రంగా ఉన్న కులం, గిరిజన దృక్కోణాల ద్వారా శ్రీరంగనాథ చరితము వంటి గ్రంథాలను పున:పరిశీలించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'వలసవాద స్థానిక సంస్కృతులలో లింగం, లైంగికత, నైతిక ఆందోళన' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో సంబల్ పూర్ లోని గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు డాక్టర్ పి.మురళీధర్ శర్మ, వెల్లూరు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అధ్యాపకురాలు డాక్టర్ మీను బి., గీతం ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఆలోచింపజేసే ప్రసంగాలను అందించారు. వక్తలు లింగం, నైతికత, స్థానిక సాహిత్య సంప్రదాయాల మధ్య ఉన్న సంబంధాలను విశ్లేషించారు. జీవిఎస్ హెచ్‌ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, ప్రొఫెసర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఈ సింపోజియంలో పాల్గొన్నారు. 'భక్తి, అంతర్గతత్వం, ఆధునిక భారతదేశంలో నైతిక-రాజకీయ కర్తలను రూపొందించడం' అనే కార్యక్రమంలో రెండో రోజు సింపోజియం ఆరంభం కానుంది. దేవ్ గఢ్ కళాశాలకు చెందిన డాక్టర్ శిఖా మహర్షి, రావెన్ షా విశ్వవిద్యాలయ ఆచార్యులు ఉర్మిశ్రీ బెడమట్ట, గీతం అధ్యాపకుడు డాక్టర్ అభిలాష్ ఉపన్యసించనున్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ 'సామాజికత యొక్క సాహిత్యం, భాషలు: కేరళ నుంచి కొన్ని గమనికలు' అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారు. ఈ రెండు రోజుల సింపోజియం 'పరివర్తన దశలోని విషయాలు, పరివర్తనాత్మక గ్రంథాలు, ఆధునికత' అనే కార్యక్రమంతో ముగియనుంది. ఇందులో ముంబై లోని ఎస్ఎన్ డీటీ మహిళా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ధ్రుపది చటోపాధ్యాయ, షిల్లాంగ్ లోని ఈశాన్య హిల్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ సోమజ్యోతి మృధా, గీతం-విశాఖ అధ్యాపకుడు ఫుజైల్ అసర్ సిద్దిఖీ ప్రసంగించనున్నారు. ఈ చర్చలు భారతీయ సామాజిక-సాంస్కృతిక సందర్భాలలో సాహిత్య ఆధునికత యొక్క పరిణామ స్వభావాన్ని, పరివర్తన చెందుతున్న విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తాయి. మనదేశంలోని సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలతో విమర్శనాత్మక సంబంధాన్ని పెంపొందిస్తూ, అంతర్-విభాగ సంభాషణకు ఒక శక్తివంతమైన వేదికను ఈ సింపోజియం అందజేస్తోంది.

## మైనారిటీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల నందు వాష్ రూమ్స్ ప్రారంభోత్సవం







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 29

నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా నేడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల బూర్గంపహాడ్ నందు వాష్ రూమ్స్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ బూర్గంపహాడ్ కె ఆర్.కె వి ప్రసాద్ విచ్చేశారు. ముందుగా పాఠశాల ప్రధనోపాధ్యాయురాలు పి వి గీతాజ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి మౌలిక సదుపాయలు కల్పించడంలో నవ ఎంతో కృషి చేసిందని తెలిపారు. ముఖ్య అతిథి తహసీల్దార్ బూర్గంపహాడ్ కె ఆర్.కె వి ప్రసాద్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్య పాఠశాలకు నవ అధించిన సహకారల గురించి ప్రస్థావిస్తూ, విద్యార్థులకు నవ అధింస్తున్న సదుపాయలను అభినధించారు. అనంతరం నవ లిమిటెడ్ హెడ్ సి.ఎస్. ఆర్, సి హెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్య పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరిస్తూ కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు ప్రయోగ పరికరాలు అందించారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యయులను నియమించారు. అలాగే విద్యరులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేశారు. 39 ప్రభుత్య పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్రూమ్స్ హ్యాండ్వాష్ ఫెసిలిటీస్ కూడా ఇవ్వడం జరిగింది. ఇలా నవ విద్యార్థుల కోసం ఎన్నో మంచి కార్యక్రమలను చేపట్టడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ ప్రసాద్,అసిస్టెంట్ మేనేజర్ సివిల్ కరుణాకర్ సి ఎస్ ఆర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండా మున్సిపల్‌పై ఎగురవేయాలి టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట, జనవరి 29, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మున్సిపాలిటీకి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ పరంగా ఎవరికైనా అవకాశం లభించినా మిగిలిన కార్యకర్తలంతా ఐక్యతతో పనిచేసి అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ఆడే మైండ్ గేమ్‌లకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. వార్డు వారీగా కాంగ్రెస్ అభ్యర్థులు: పిల్లోడి విశ్వనాథం ఎరుకల నర్సింలు రేణుక చిరంజీవి మొయిజ్ ఉత్తేజ ఫాతిమా అనిత విష్ణువర్ధన్ రెడ్డి రేణుక శ్రీనివాస్ గౌడ్ అరుణ్ కుమార్ కంది నర్సింలు గోపి ప్రియాంక పులిమామిడి మమత రాజు భవానీ విశ్వనాథం స్వరూప రమేష్ గోసియ బేగం కొత్తగొల్ల చంద్రశేఖర్ షాజీ నికిత ప్రేమ్ కుమార్



రోజా నాగరాజు అంజమ్మ సత్యనారాయణ వాజిద్ పట్నం విజయలక్ష్మీ సుభాష్ లక్ష్మీప్రియ భరత్ కాలిం శంకర్ గౌడ్ హారిక విజయ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ల ఘటం
- ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి





తెలంగాణ పత్రిక జనవరి 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను తనీఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ కేంద్రం నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 29 జనవరి

నర్సాపూర్ నామినేషన్ కేంద్రం నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా, ఈ రోజు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారు నర్సాపూర్ పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా కొనసాగేందుకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణంలో మొత్తం 12 వార్డులు, 24 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయడంతో మంచి ఓటింగ్ శాతం నమోదైందని గుర్తు చేశారు.అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, పోలీసుల సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించే ఒదుకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని అదనపు ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. అదనపు ఎస్పీ గారి వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, నర్సాపూర్ ఎసై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



## వైభవంగా ఏకాదశ బ్రహ్మోత్సవాలు

- హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 29:

కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్‌లోని అమృతాలయంలో గత మూడు రోజులుగా వైభవోపేతంగా నిర్వహిస్తున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శ్రీదేవిభూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి బాపు, దుర్గారావు, మురళీ, నర్సింహారెడ్డి, భాస్కర్, నర్సింహారావు, గణేష్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీనివాస్‌తో పాటు సీనియర్ నాయకులు యాదగిరి, సంతోష్, సాయి, రామకృష్ణ, మధుకర్ రెడ్డి, నార్లకంటి బాలయ్య, పప్పి రెడ్డి, సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు ఎషబోయిన, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలతో ఇసుక తరలింపు కన్నెత్తి చూడని అధికారులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున ఉదయం 8 గంటల నుండి మానేరు వాగు నుంచి కొందరు దుండగులు ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగిస్తూ కనబడుతున్నారు ఆ విషయం బహిరంగ రహస్యం. అయితే సంబంధిత అధికారులకు మాత్రం కనిపించడం లేదు. అక్రమార్కులపై అధికారులు చర్యలు చేపట్టకపోవడం అందుకు నిదర్శనం. ఈ క్రమంలో ఒకరిని చూచి మరొకరు ఇసుక దందాను కాసులు సంపాదించే వనరుగా అడుగులు వేస్తున్నారు. దీంతో సహజ వనరుల దోపిడీని అరికట్టేందుకు ఏ అధికారులు ముందుకు రావాలో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానేరు వాగు నుంచి ఉదయం 8 గంటలకి వాగులో నుంచి అక్రమ ఇసుక రవాణాకు కొందరు దుండగులు పాల్పడుతున్నారు. సామాన్యుని దగ్గర నుంచి అధిక రేట్లు దోచేస్తున్నారు. అధికారులు పలువురిని పట్టుకొని కేసులు నమోదు చేసిన కానీ , వారి దంద మాత్రం మానడం లేదు, ఇప్పటికైనా అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు

## తాహసిల్దారు శ్రీనివాస్ కి ఘన సన్మానం



మల్లాపూర్ జనవరి 29 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ శ్రీనివాస్‌ని గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్కా కమలాకర్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దప్పుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా ఇంటింట ప్రచారం.

**–ఆరవ వార్డు అభివృద్ధి జూపల్లి శశికళ తోనే సాధ్యం ఎమ్మెల్యే జారె**



అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 29, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం రాత్రి ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి శశికళ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ స్థానిక ఓటర్లతో స్నేహ పూర్వకంగా మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాప్రయోజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళా అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆరవ వార్డు అభివృద్ధికి జూపల్లి శశికళ అర్హురాలైన నాయకురాలని పేర్కొన్న ఎమ్మెల్యే , ఆమెను భారీ మెజారిటీతో గెలిపించి ప్రజాసేవకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా మద్దతు తెలిపారు.

## 48 డివిజన్‌లో నామినేషన్ వేసిన మీస రమాదేవి భీరయ్య



కరీంనగర్ టౌన్,జనవరి29(తెలంగాణ పత్రిక)

ఈరోజు 48 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీస రమాదేవి భీరయ్య నామినేషన్ వేయడం జరిగింది.మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు.గత 25 సంవత్సరాలుగా మీ అందరి ఆధారభిమానాలతో మీరు ఇస్తున్న ప్రోత్సహం, సహాయ సహకారాలతో ముందుకు నడుస్తూ మీ అందరి లో ఒకదానిల, మీ మనిషిగా, మీ బిడ్డగా, మీ అక్కాచెల్లి గా ఎల్ల వేళల మీతో ఉంటూ 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను అన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## 16 డివిజన్ లో నామినేషన్ వేసిన పండుగ సాయి క్రిష్ణ



కరీంనగర్ టౌన్,జనవరి29(తెలంగాణ పత్రిక)

ఈరోజు 16 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్,పండుగ క్రిష్ణ నామినేషన్ వేయడం జరిగింది.మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. పండుగ లక్ష్మిపతి, పండుగ లక్ష్మి నర్సమ్మ, పండుగ రమేష్, పొన్నం వేంకటేశం గౌడ్, గుంటపల్లి రవీందర్, గాజుల ఆంజనేయులు, గుమ్మడి అర్జున్, సంపత్ క్రాంతి, లంక నర్సయ్య, కాశిపాక పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

ఇల్లంతకుంట జనవరి 29 తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సమ్మక్కసారలమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. మండలం లోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. కొందరు భక్తులు ఎత్తు బంగారాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణ పాల్గొని సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సమ్మక్కసారలమ్మ జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతర సందర్భంగా మండల కేంద్రం భక్తుల రద్దీతో సందడిగా మారింది.

# నెహ్రూ నగర్ ఉర్దూ పాఠశాలకు త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**– ఎం ఆర్ వై ఫౌండేషన్ నుంచి వాటర్ ఫిల్టర్ మరమ్మతులకు ఆర్థిక సహాయం**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 29, (తెలంగాణ పత్రిక)

నెహ్రూ నగర్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న శుద్ధమైన త్రాగునీటి సమస్యకు ఎం ఆర్ వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిష్కారం లభించింది. ఫౌండేషన్ ఫౌండర్, ఛైర్మన్ మారబోయిన రవి యాదవ్, పాఠశాలలోని వాటర్ ఫిల్టర్ మరమ్మతులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మిస్ట్రెస్ మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు శుద్ధమైన త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో,ఎం ఆర్ వై, ఫౌండేషన్ ముందుకొచ్చి వాటర్ ఫిల్టర్ మరమ్మతులకు సహాయం చేయడం ఎంతో ఉపశమనాన్ని కలిగించింది. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి గాను ఫౌండేషన్ ఛైర్మన్ మారబోయిన రవి యాదవ్, కి హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్, మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించడం మనందరి సామాజిక బాధ్యత. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విద్యార్థుల ఆరోగ్యం విద్యకు అవసరమైన సహాయాన్ని ఎం ఆర్ వై, ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందిస్తుంది అని పేర్కొన్నారు. విద్యా సంస్థలకు మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సమాజ సేవలో ఎం ఆర్ వై, ఫౌండేషన్ తన బాధ్యతను నిర్వర్తిస్తున్నదని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో కె.ఎన్. రాములు, రాజు గౌడ్, సురేష్, శ్రీకాంత్ యాదవ్, వెంకటాచారి, రాజు చారి, రఫీఖ్, దివ్య తదితర స్థానికులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్, సీపీఎం పొత్తులో పోటీ చేసే అభ్యర్థులను ఆశీర్వదించండి

**– మాజీ ఎంపీ నామ**

**– అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది**

**– పదేళ్ల కేసీఆర్ పాలనలోనే పట్టణాలు, పల్లెలు అభివృద్ధి జరిగాయి**

**– రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి శూన్యం**

తెలంగాణ పత్రిక జనవరి 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని వైరా పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమంలో గురువారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ, బీఆర్ఎస్,సీపీఎం పార్టీల పొత్తుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచేందుకు 'బాకీ కార్డు'తో ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డుతో నిలదీయాలని ప్రజలకు సూచించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో అభివృద్ధి శూన్యమని, కేసీఆర్ పాలనలోనే పట్టణాలు, పల్లెలు సమగ్రంగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే బీఆర్ఎస్ పార్టీ విజయానికి కారణమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో వైరా పట్టణం గణనీయంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో విద్యుత్ కోతలతో దుకాణాల ముందు జనరేటర్లు ఉండేవని, కేసీఆర్ పాలనలో కరెంట్ కోతలు లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీటి రంగాల్లో విస్తృత అభివృద్ధి జరిగిందని నామ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు గారు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, ముత్యాల వెంకట అప్పారావు, వైరా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఊరేగింపుతో కాంగ్రెస్ అభ్యర్థి మమత నామినేషన్

**– సదాశివపేట మున్సిపల్ 12వ వార్డులో ఉత్సాహంగా దాఖలైన నామినేషన్**



సదాశివపేట, జనవరి 29, (తెలంగాణ పత్రిక)

ఎన్నికలు2026లో భాగంగా సదాశివపేట మున్సిపాలిటీ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీమతి పులిమామిడి మమత గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10.30 గంటలకు పాతకేరీలోని పిఎంఆర్ గణేష్ మండపం నుంచి వార్డు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల తో కలిసి బాణాసంచా మధ్య భారీ ఊరేగింపుగా బయలుదేరిన మమత, రిటర్నింగ్ అధికారి జయశ్రీ మేడంకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మమత భర్త పులిమామిడి రాజు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని, అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే ప్రజలు మరోసారి పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిర్రు, ఈశ్వర్ మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు) తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ముదిరాజ్ సంఘం నాయకులు, పిఎంఆర్ యువసేన సభ్యులు, యూత్ నాయకులు, మహిళా కార్యకర్తలు, మార్కండేయ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# మీడియా మాధ్యమాల్లో వచ్చే ఎన్నికల వార్తల పై నిఘా ఉంచాలి

**– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**– డీపీఆర్వో కార్యాలయంలో మీడియా సెంటర్ ప్రారంభించిన కలెక్టర్.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాలలో వచ్చే రాజకీయ వార్తలపై పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ (మీడియా సెంటర్) ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. డిపిఆర్ఓ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ కు డిపిఆర్ఓ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజువారీగా వార్త పత్రికలు, లోకల్ చానళ్లలో వచ్చే వార్తలను ప్రతిరోజు నిశితంగా గమనిస్తూ ఉండాలని అన్నారు. అనుమానిత పెయిడ్ న్యూస్ వివరాలు నమోదు చేయాలని అన్నారు. అన్ని రకాల రిజిస్టర్లను జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. వివిధ రకాల సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ మీడియా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట మున్సిపాలిటీలో హోరాహోరీగా నామినేషన్ దాఖలు

- ఎవరికి వారే గెలుపు ధీమా.
- పోటాపోటీగా మారిన రాజకీయ వాతావరణం

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 29, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మున్సిపాలిటీలో ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. నామినేషన్ దాఖలుకు చివరి తేదీ సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు, మద్దతుదారుల నినాదాల మధ్య నామినేషన్లు సమర్పిస్తున్నారు. మున్సిపాలిటీ కార్యాలయం పరిసరాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు జనసందోహంతో కిటకిటలాడాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం తో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో బరిలోకి దిగడంతో ఈసారి ఎన్నికలు అత్యంత ఆసక్తికరంగా మారాయి. ప్రతి వార్డులోనూ పోటీ తీవ్రంగా ఉండటంతో "విజయం మాదే" అంటూ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా అభ్యర్థులతో పాటు వారి



అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పులు, నినాదాలు, పూలమాలలతో మున్సిపాలిటీ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. భద్రతా చర్యలలో భాగంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, "అశ్వరావుపేట అభివృద్ధి మా లక్ష్యం. ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తాం" అని విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు కూడా తమకే ప్రజల మద్దతు ఉందని పేర్కొంటూ



పోరాటానికి సిద్ధమన్నారు. స్థానిక సమస్యలు తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఉపాధి అవకాశాలు ఈ ఎన్నికల్లో ప్రధాన అంశాలుగా మారాయి. వీటిపై స్పష్టమైన హామీలు ఇస్తూ అభ్యర్థులు ప్రచారాన్ని ఉద్ధృతం చేస్తున్నారు. మొత్తంగా అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు ఈసారి హోరాహోరీగా సాగనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నామినేషన్ దాఖలులతోనే వేడి రాజుకున్న ఈ పోరు, ప్రచారం చివరి దశకు చేరుకునే సరికి మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

# రైతులకు భూతగాదాలు లేని మెదక్ జిల్లాగా తీర్చి దిద్దాలి

- పక్కగా భూమి యొక్క నక్ష,మ్యాప్,హద్దుల నిర్ణయం
- పటిష్టంగా భూ రికార్డులు
- భూమి ఆక్రమణలకు తావు లేకుండా భూ భారతి భూ రీసర్వే కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 29 జనవరి

జిల్లాను భూ తగాదాలు లేనీ జిల్లాగా తీర్చిదిదలని,ప్రతి భూ కమతానికి సరైన నక్షను,మ్యాప్ ను, హద్దులను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం కోసం మెదక్ మండలంలోని పైలెట్ గ్రామపంచాయతీ అయిన పాషాపూర్ లో బుధవారం గ్రామసభ నిర్వహించారు. భూ భారతి చట్టం భూముల రీసర్వే కోసం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..భూ భారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం అవుతుందని తెలిపారు.పాషాపూర్ గ్రామంలో భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం నిర్వహించుకోవడనికి గ్రామ సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. భూ భారతి భూముల రీసర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు పక్కగా భూ హద్దులు, భూమి యొక్క నక్ష, మ్యాప్ లను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులను తయారు చేయడమే అని అన్నారు. ప్రతి కమతానికి రీసర్వే చేసి రైతులకు భూ తగాదాలు లేకుండా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు.డిజిటల్ సర్వే తో హద్దుల నిర్ణయించి ,అక్షాంశ రేఖాంశాలతో సర్వే



చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే తో భూ హద్దులు చెరిగి పోకుండా ఉంటాయని, భూమి ఆక్రమణలకు గురి కాకుండా ఉంటుందన్నారు. ఈ రీసర్వే అనంతరం రైతులు భూమిని ఎక్కడకు వెళ్లిన లేదా విదేశాల్లో సైతం తన భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. తర్వాత రోజుల్లో ఈ గ్రామాన్ని నమూనాగా తీసుకొని జిల్లాలోని మరో 23 గ్రామాల్లో భూ భారతి భుముల రీసర్వే చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న భూములాన్ని రీసర్వే చేసి భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్... ప్రజలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డులో గల బస్టాండ్‌లో మేడారం భక్తుల పిల్లల కై సురక్షిత చర్యలు

- వీఐ సురక్షిత కేంద్రాన్ని పరిశీలించిన ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక

మేడారం మహా జాతరకు వెళ్లే భక్తుల పిల్లల భద్రత కోసం ఉప్పల్ రింగ్ రోడ్డులో గల బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్టాప్ వద్ద వీఐ సురక్షిత కేంద్రాన్ని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా పిల్లలకు గుర్తింపు ట్యాగ్‌లు వేస్తున్న విధానాన్ని పరిశీలించి స్వయంగా పిల్లలకు ట్యాగ్‌లు వేశారు మేడారంకు వెళ్లే సమయంలో పిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు ఈ సురక్షిత చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ సురేష్ కుమార్ ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. భాస్కర్ ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిపాలనా సబ్ ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డి



సబ్ ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి వినయ్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

- బాలికల్లో ఆత్మస్థైర్యం నింపడమే మన లక్ష్యం
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల జిల్లా:- ప్రతినిది జనవరి 29 తెలంగాణ పత్రిక

ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి సమాజంలో బాలికలు బాలురతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని కొనియాడారు. చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక రంగాల్లోనూ బాలికలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, తమకు ఇష్టమైన



రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని కేజీబీవీలు, వసతి గృహాల్లో విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పిస్తూ వారి మేధోవికాసానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, బాలికలకు చిన్నతనం నుంచే సరైన ప్రోత్సాహం అందిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థినుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు



. అనంతరం...వివిధ పనుల నిమిత్తం చంటి పిల్లలతో కలెక్టరేట్‌కు వచ్చే మహిళా సందర్శకుల సౌకర్యార్థం ప్రజావాణి హాలు సమీపంలో ఏర్పాటు చేసిన 'బేబీ ఫీడింగ్ రూమ్' (తల్లులు పాలు ఇచ్చే గది)ను కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యాలయాలకు వచ్చే తల్లులకు ఇబ్బంది కలగకుండా ఈ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ వాహిద్, డీఈఓ భోజన్న, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, సీడీపీఓలు, ఉపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,విద్యార్థులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్-2026.



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 29, తెలంగాణ పత్రిక.

ములకలపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీఎం కప్ నిర్వహణ రెండవ రోజులో భాగంగా జగన్నాధపురం, పాత గంగారం, పొగళ్లపల్లి, ములకలపల్లి పంచాయతీల నుండి వచ్చిన క్రీడాకారులకు వాలీబాల్ సీనియర్స్ , కబడ్డీ సీనియర్స్, కో కో జూనియర్స్ కు క్రీడలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వాలీబాల్ సీనియర్స్ విభాగంలో మొదటి స్థానం జగన్నాధపురం, రెండవ స్థానం , కబడ్డీ సీనియర్స్ విభాగంలో మొదటి స్థానం, ములకలపల్లి రెండవ స్థానం పొగళ్లపల్లి, కోకో జూనియర్స్ విభాగంలో మొదటి స్థానం ములకలపల్లి రెండవ స్థానం జగన్నాధపురం గెలుపొందడం జరిగింది . గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయి అధికారులచే సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భగవాన్ రెడ్డి , ఎంపీడీవో డి రామారావు , మండల విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ , ఎస్ ఐ మధు ప్రసాద్ , పి ఈ టి , పి.డి, రాంబాబు , సురేష్ , అధికారులు, క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఉప్పల్ చరిత్ర ఉట్టిపడేలా క్యాలెండర్

- బీఆర్ఎస్ నేత పూడూరి జితేందర్ రెడ్డి( ఉప్పల్ పీజేఆర్)



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక

క్యాలెండర్ ముద్రణలో ఉప్పల్ బీఆర్ఎస్ నాయకుడు పూడూరి జితేందర్ రెడ్డి(ఉప్పల్‌పీజేఆర్) వినూత్నంగా ఆలోచించారు. ఉప్పల్‌వాసిగా ఈ ప్రాంతం పై తనకున్న ప్రేమను క్యాలెండర్ రూపంలో ప్రజల ముందుకు తెచ్చారు ఉప్పల్‌లోని విశేషాలను వివరించేలా క్యాలెండర్‌ను ముద్రించారు ఉప్పల్‌లోని ఆలయాలు,విశేషాలు కట్టడాలు చరిత్రను వివరించేలా ఉన్న ఈ క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 29

మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భశీగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగంగా నోటిస్ బోర్డుపై ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో, ఏఆర్వో ల విధులను క్షుణ్ణంగా వివరించారు. అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు.

## వీణవంక మినీ మేడారం జాతర కు స్వాగతం పలుకుతున్న పాడి వంశస్థులు..

**- వీణవంకలో వాడవాడనా సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ..**




వీణవంక ప్రతినిధి, జనవరి 29 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారం ఉత్సవాల్లో భాగంగా మాఘ శుద్ధ పౌర్ణమి మాసంలో సమ్మక్క సారలమ్మ జాతర మొదటి రోజు గద్దెకు వచ్చే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున సారలమ్మ, గురువారం సమ్మక్క తల్లిని తీసుకువచ్చే కార్యక్రమంలో కోయ పూజారులు గిరిజన సంప్రదాయాల్లో సారలమ్మ, సమ్మక్క తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుల్ల డోలు వాయిద్యాలు శివసత్తువుల పూనకాల మధ్య సమ్మక్క, సారలమ్మ దేవతలను వనం నుంచి జనంలోకి భక్తుల జనసందోహంలో జాతర నిర్వహణ ధర్మకర్తలు పాడి రామకృష్ణారెడ్డి,పాడి ఉదయ నందన్ రెడ్డి,పాడి బ్రహ్మానంద రెడ్డి,పాడి రఘునందన్ రెడ్డి,పాడి కళ్యాణ్ రెడ్డిపాడి సుధాకర్ రెడ్డిలు సమ్మక్క -సారలమ్మ అశేష భక్త జనానికి ఘన స్వాగతం పలుకుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా


**- మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగానియమితులైన ఫనీంద్రరెడ్డి!**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక:



మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఫనీంద్ర రెడ్డి శుక్రవారం నుండి థర్మల్ పవర్ ప్లాంట్ చెల్పూర్ జెన్కో లోని గోదావరి విశ్రాంతి భవనంలో ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎవరికైనా ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత వ్యక్తులు నేరుగా కానీ లేదా99499 92992 ఫోన్ ద్వారా కాని ఫిర్యాదులను తెలియ చేయాలని ఆయన సూచించారు. మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరిం చాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## బోధన్ మున్సిపల్ రెండవ రోజు నామినేషన్ ప్రశాంతంగా జరిగింది



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 29.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని వార్డుల వారీగా నామినేషన్లు వేయడం. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల రెండవ రోజున, బోధన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో వార్డు వారీగా నామినేషన్లు స్వీకరించబడినాయి.నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగుతూ కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేదా అంతరాయాలు నమోదు కాలేదు. మరియు పోలీస్ వారు భారీబందోబస్తును ఏర్పాటు చేశారు ఎలాంటి. అవంచనియ్య సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించారు.

## మహిళా సంఘ భవనానికి స్థలదానం

ఇల్లంతకుంట జనవరి 29 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇప్పటివరకు ప్రత్యేక భవనం లేకపోవడంతో, గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, మహిళా సంఘాల సభ్యుల అభ్యర్థన మేరకు మహిళా సంఘ భవనం కోసం స్థలదానం జరిగింది. కీర్తిశేషులు. కట్ట సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబ సభ్యులు సంపూర్ణ, కట్ట సౌమ్య శ్రీకాంత్ రెడ్డి, రుత్విక్ రెడ్డిలు మహిళా సంఘ భవనం నిర్మాణం కోసం రెండు గుంటల భూమిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల అభివృద్ధికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ నేరెళ్ళ విజయ్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఉపసర్పంచ్ వంశీ, అలాగే నరేందర్, సులోచన, రుచిత, కళ, వెన్నెల, అశోక్, శేఖర్, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నగర్ కాలనీ లో విస్తృతంగా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**- అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం**

**- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక





అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని కెటీఆర్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిసున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతు న్నట్టుగా చెప్పారు. గురువారం ఉప్పల్ డివిజన్లోని కేటీఆర్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకు వచ్చారు కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. కేటీఆర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారా నికి చర్యలను చేపట్టనున్న ట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్ ఏ ఈ రాజ్ కుమార్ కేటీఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి నరసింహా కాంతారావు తిక్క రెడ్డి వళ్ళపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి సందీప్ భాస్కర్ సల్ల ప్రభాకర్ రెడ్డి నరసింహ ప్రసాద్ జగన్ పవన్ ఎండి నజీర్ హర్ జనార్ధన్ రెడ్డి రాధమ్మ సత్యమ్మ రేణుక పద్మ శారద శివకుమార్ బాలు నాగరాజు కాంతారావు లక్ష్మణ నాగరాజు బక్కయ్య మల్లేశు ఐదారు గౌస్ భాయ్ అయ్యా పవన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మార్మోగిన అగ్రంపాడు జాతర

**- సమ్మక్క రాకతో భక్తుల్లో శివ సత్తుల పూనకాలు**

**- గద్దెలపై కొలువుతీరిన శ్రీసమ్మక్క- సారలమ్మ**

**- భక్తులతో కిటకిటలాడిన జాతర ప్రాంగణం**

ఆత్మకూర్: జనవరి 29, (తెలంగాణ పత్రిక):





మినీ మేడారంగా పేరుగాంచిన ఆత్మకూర్ మండలంలోని అగ్రంపాడులో గురువారం శ్రీ సమ్మక్క రాకతో జాతర భక్తుల రద్దీతో నిండు జాతరగా ఘనంగా కొనసాగుతోంది. వనదేవతలైన సమ్మక్క సారలమ్మలు గద్దెలపై కొలువుతీరడంతో జాతర ప్రాంగణమంతా భక్తి పరవశంతో మార్మోగుతోంది. సమ్మక్క గద్దెకు చేరుకున్న వెంటనే భక్తుల్లో శివ సత్తులు పూనాయి. పలువురు భక్తులు పూనకాలతో ఊగిపోతూ అమ్మవారి నామస్మరణ చేస్తూ దర్శనం చేసుకున్నారు. మహిళలు, యువతులు, వృద్ధులు సైతం పూనకాలతో అమ్మవారి ముందు మొక్కులు చెల్లించడంతో జాతర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులతో కిటకిటలాడిన జాతర ప్రాంగణం చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర జిల్లాల నుంచి వేలాదిమంది భక్తులు జాతరకు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. నిలువెత్తు బంగారం, (బెల్లం) కొబ్బరికాయలు, పసుపుకుంకుమలతో అమ్మవార్లకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. విశేష పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు అమ్మవారి గద్దె ప్రవేశంతో ప్రత్యేక పూజలు, వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ డప్పు కళాకారుల ప్రదర్శనలు, గిరిజన నృత్యాలు జాతరకు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. బుధవారం ప్రారంభమైన జాతర మూడు రోజుల పాటు భక్తులకు దర్శనమిస్తూ కొనసాగనుంది.

**భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు**

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించారు. స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు**

వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు సిఐ సంతోష్ నేతృత్వంలో భక్తుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి, సీసీ కెమెరాల ద్వారా జాతర ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్నారు.

**భక్తిశ్రద్ధలతో మార్మోగిన అగ్రంపాడు**

"జై సమ్మక్కడ జై సారలమ్మ" నినాదాలతో అగ్రంపాడు గ్రామం మొత్తం మార్మోగింది. అమ్మవారి కృపతో తమ కోరికలు నెరవేరాలని భక్తులు ప్రార్థించగా, జాతర ఆధ్యాత్మిక ఉత్సవంగా అగ్రంపాడును నిలబెట్టింది.

## నూతనంగా జీహెచ్ఎంసీలో విలీనమైన కాలనీలలో సమగ్ర అభివృద్ధి

**- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

జనవరి 29, (తెలంగాణ పత్రిక):




జిహెచ్ఎంసిలో విలీనమైన శివారు మున్సిపాలిటీలోని కాలనీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీలు మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టుగా చెప్పారు. కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గురువారం ఎస్ఎన్ కాలనీ శ్రీశక్తికాలనీలలో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా పూర్వ పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీ వాసులు పలు సమస్యలను చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా జీహెచ్ఎంసీ తరహాలో శివారు ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులను చేపడుతూ దీంతో సమాంతరంగా అభివృద్ధి చేయనున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యెర్ర మల్లేష్ యెర్ర బాల్ రాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి గజ్జల వెంకట్ రెడ్డి యెర్ర సత్యనారాయణ గణేష్ సతీష్ నాగరాజు నాగ శ్రీనివాస్ రాం రెడ్డి మహేశ్వరెడ్డి సత్యనారాయణ ప్రదన్ సంతోష్ శ్రీనివాస్ సుదర్శన్ రెడ్డి శ్రీశక్తి నగర్ కాలనీ వాసులు బికుమల రమేష్ గుప్తా శ్రీనివాస్ రెడ్డి శంకరయ్య నరసింహారెడ్డి శంకర్ మల్లేష్ డాక్టర్ రాజ్ గజాల వెంకట్ రెడ్డి బర్ల కృష్ణ వెంకటేశ్వర్లు ప్రతాప్ రెడ్డి రాంరెడ్డి నారాయణ బసిరెడ్డి వినోద్ హరీష్ రెడ్డి భాష నరేష్ శంకర్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## కుషాయిగూడలో"టేస్టీ & టెండర్ కట్స్"చికెన్ & మటన్ షాప్ ప్రారంభం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక

కుషాయిగూడలో నూతనంగా ప్రారంభించిన "టేస్టీ & టెండర్ కట్స్" చికెన్ & మటన్ షాప్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మాంసాహార ఉత్పత్తులు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇటువంటి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ రోల్లర్ హ్యాండబాల్ ఛాంపియన్షిప్ 2025-2026

**- ఇండియాకు నాలుగు గోల్డ్ మెడల్స్**

**- తెలంగాణ రోలర్ హ్యాండ్ బాల్ అసోసిషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక






నేపాల్ వేదికగా 23 & 24 Jan 2026లో జరిగిన రోలర్ హ్యాండ్ బాల్ స్కేటింగ్ 2025- 2026 ఛాంపియన్స్ షిప్ అండర్-9 , 12, 14, 17 మొదటి అంతర్జాతీయ స్థాయి పోటీలో పిల్లలు అందరూ స్వర్ణ పతకాలు సాధించడం జరిగింది గర్వంగా భారత దేశానికి నాలుగు బంగారు పతకాలను గెలుచు కున్నారు ఈ సందర్భంగా పిల్లలందరికీ శాలువాలు బోకేలు పూలదండలు స్వీట్లతో ఘనంగా సత్కరిం చడం జరిగింది ఇంతటి ఘన విజయానికి కారకులైన కోచ్ లు సయ్యద్ ముక్తార్ అజార్ అలీ అయబ్ లను కూడా ఘనంగా సన్మానించడం జరిగింద ఖాట్మండులోని డార్ఫ్చేక్ రిక్రియేషనల్ సెంటర్లో జరిగిన 1వ అంతర్జాతీయ రోలర్ హ్యాండ్బాల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2026 ఈ విశేషమైన క్రిడాలో పలుదేశ క్రీడాకారులు పాల్గొన్నారు. భారతదేశం నుండి పిల్లలు వెళ్ళడం సహోపేతమైన అటను ప్రదర్శించడం జరిగింది తెలంగాణ తెలుగు జాతి చిచ్చర పిడుగులు స్కేటింగ్ కోచ్ సయ్యద్ ముక్తార్ అజార్ అలీ నాయబ్ అలీ & అబ్దుల్ రకీబ్ ఆధ్వర్యంలో నేపాల్ వేదికగా జరిగిన ఆటలో అత్యుత్తమ ఆటను ప్రదర్శించి ఇండియాకు నాలుగు గోల్డ్ మెడల్స్ తీసుకువచ్చారు అంతర్జాతీయ విజయం సాధించి మొదటి ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు పిల్లల తల్లితండ్రులు పిల్లలకు అభినందనలు తెలియచేశారు. 1వ అంతర్జాతీయ రోలర్ హ్యాండ్బాల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్-2026 ఆర్ హెచ్ ఎస్ ఎఫ్ ఐ అఫీషియల్ & కోచ్ ఇండియా సయ్యద్ ముఖ్తార్ పాషా అజహర్ అలీనయాబ్ అలీ టీమ్ మేనేజర్ దుర్గా టీమ్ ఇండియా ఆర్గనైజర్స్ ఆర్ హెచ్ ఎస్ ఎఫ్ ఐ (తెలంగాణ) కోచ్ సయ్యద్ ముక్తార్ సెక్రటరీ జనరల్ ( ఎస్ ఏ ఎస్ ఏ ఎస్ ) అర్పణ్ సింగ్ అధ్యక్షుడు (ఆర్ హెచ్ ఎస్ ఎఫ్ ఐ )సంతోష్ కథల్క్ ట్రెజర్( ఆర్ హెచ్ ఎస్ ఎఫ్ ఐ ) రతుజా పాటిల్ కార్యదర్శి ( ఆర్ హెచ్ ఎస్ ఎఫ్ ఐ ) టి.కె.తోంబ్రే పాటిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501 నంబర్‌ను సంప్రదించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక 29



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు 2026 ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహిం చేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదుల పై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# నాచారంలోని సాయి నగర్ కాలనీలో ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లే స్కూల్ ప్రారంభం

**- ముఖ్య అతిథులుగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక




నాచారం డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరిష్ ఫ్లోరేట్స్ ప్లే స్కూల్ ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఐరిష్ ఫ్లోరేట్స్ సీఎండీ శిరీష్ తూర్లపాటి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం పరిధిలో ఇప్పటివరకు ఉన్న ప్లే స్కూల్స్‌లో ఈ ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లే స్కూల్ అత్యంత అధునాతన సదుపాయాలతో చిన్నారుల సర్వాంగీణ అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు చిన్న పిల్లల భద్రత విద్య ఆటపాటలకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునిక పద్ధతుల్లో ఈ స్కూల్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ నిర్వాహకులు నాగేష్ శిరీషలను కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ సిబ్బంది రవికాంత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో



ఊర్కొండ జనవరి 29 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలంలో గురువారం రోజు ముచ్చర్లపల్లి గ్రామాన్ని ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. గ్రామంలో పారిశుధ్యం పనులు, త్రాగునీరు సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు సేకరించి, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకొనుటకు వినీత గ్రామ సర్పంచ్ కి తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని కూడా పర్యవేక్షించాలని, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సంబంధిత ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయుటకు తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించి లక్ష్యానికి అనుగుణంగా బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయినందున ప్రజోపయోగకరమైన మొక్కలు నర్సరీలో పెంచుటకు నాణ్యమైన విత్తనాలు తెప్పించి నాటుటకు కూడా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీడీఓ కృష్ణయ్య తో పాటు గ్రామ సర్పంచ్ వినీత, మదు సాయికిరణ్ రెడ్డి, ఉప సర్పంచ్, బాలస్వామీ, పంచాయతీ కార్యదర్శి, మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీలో మైనార్టీలకు అన్యాయం జరిగింది





**- మాజీ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఖలీల్...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 29.

కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే ప్రయత్నంలో ఉన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖలీల్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు మహమ్మద్ ఖలీల్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో ఒక వర్గానికి చిన్నచూపు చూస్తూ వార్డు సభ్యుల ఎంపికలో తీవ్ర అన్యాయం చేస్తున్నారని మతతత్వ పార్టీలతో లోపకారి ఒప్పందాలతో ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కొంత మంది నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీలో మొహమ్మద్ ఖలీల్ కు సాముహిక స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, షానవాజ్ ఖాన్, గోరటి శ్రీను,వర్కాల భాస్కర్ రెడ్డి, చిత్తారి శ్రీను, పుస్తకాల రాహుల్, చంద్రకాంత్ రెడ్డి, రేష్మా బేగం,ఖుద్దుస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో... ప్రతి విద్యార్థి చిత్రంతో కాలమానిని

**- వరికోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ**





సిద్దిపేట/కోహెడ, జనవరి 29 (తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని వరికోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలమానిని(క్యాలెండర్)ను వినూత్నంగా రూపొందించారు. కాలమానిని పై భాగంలో ప్రభుత్వ లోగోతో పాఠశాల పేరు ముద్రించారు. దానికింద ఎడమ వైపు చదివే ప్రతి విద్యార్థి చిత్రాన్ని, మధ్యలో పాఠశాల భవనం చిత్రం, కుడివైపున ఆ విద్యార్థి చదివే తరగతి విద్యార్థులు, తరగతి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయురాలితో కలిసి దిగిన చిత్రాలకు చోటు కల్పించారు. 2026 కాలమానిని (క్యాలెండర్), సెలవుల వివరాలు, ముద్రించారు. కింది వైపు సంవత్సర కాలంలో పాఠశాలలో చేపట్టిన బోధన, బోధనేతర, సహ పాఠ్య కార్యక్రమాల ఫోటోలతో కాలమానిని అందంగా రూపొందించారు. మన బడిని మనమే కాపాడుకుందాం ప్రభుత్వ బడులను రక్షించుకుందాం అనే ట్యాగ్ లైన్ తో ముద్రించిన ఈ కాలమానిని గురువారం వరికోలు గ్రామ సర్పంచి సుదగోని దేవరాజు, ఏఎంసీ ఛైర్మన్ నిర్మలా జయరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఛైర్మన్ శ్యామల, ఉప సర్పంచి కృష్ణారెడ్డి తదితరులు పాఠశాల క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కృష్ణవేణి మాట్లాడుతూ 2025 లో సాధించి విజయాలను క్యాలెండర్ లో పొందు పరిచామని చెప్పారు. 2026 క్యాలెండర్ లో ప్రతి విద్యార్థి ఫోటోను పొందు పరచి తల్లితండ్రులకు, విద్యా వేత్తలకు నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, ఉప్పల్ రెడ్డి, ప్రభాకర్, సంగు రామకృష్ణ, ఉపేందర్, శ్రీనివాస్ జగదీశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ బరిలో రజిత పద్మశాలి

సంగారెడ్డి జనవరి 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి మున్సిపాలిటీలో రాజకీయ సందడి మొదలైంది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రజిత పద్మశాలి పోటీ చేయబోతున్నారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నాయకులలి సమక్షంలో ఆమెలి పేరును ఖరారు చేయడంలి జరిగింది. రాజ్యాధికారమే లక్ష్యం: రమేష్ యాదవ్ ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికారపా అణగారిన వర్గాల గొంతుక అని పేర్కొన్నారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: సమాన వాటా: "ఏ కులం జనాభా ఎంతో, ఆ కులానికి అంత రాజ్యాధికారం" దక్కాలన్నదే మా పార్టీ సిద్ధాంతం. ప్రజా సంక్షేమం: ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడమే మా తొలి ప్రాధాన్యత. రైట్ టు రీకాల్: ప్రజాప్రతినిధులు సరిగ్గా పనిచేయకపోతే వారిని వెనక్కి పిలిచే అధికారం ప్రజలకు ఉండాలని మేము పోరాడుతున్నాం. అభ్యర్థన: ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే మా పార్టీ అభ్యర్థిని కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు నవాజ్, టౌన్ అధ్యక్షులు రవికుమార్, నాయకులు వీ. రాజు, రాములు తదితరులు పాల్గొని రజిత పద్మశాలికి తమ మద్దతు ప్రకటించారు.

# సీఎం కప్ క్రీడాలు ప్రారంభించిన స్థానిక అధికారులు

తెలంగాణ దినపత్రిక జనవరి 29, వర్ని మండలం:



వర్ని మండలం వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనదానం లో సీఎం కప్ క్రీడలను స్థానిక మండల పరిషత్, రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి సిఎం కప్ క్రీడలు ఒక మంచి వేదికగా నిలుస్తుంది. ఈ క్రీడలో భాగంగా కబడ్డీ వాలీబాల్ కోకో కోలా వంటి క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థినిలు, అధికారులు, పిడీలు జి సాయిలు శ్రీలత, దినేష్, సంఘే స్వాతి, పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య.. బండమీదిపల్లి గ్రామంలో ఉద్రిక్తత





మెదక్ జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక) జనవరి 29

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని బండమీదిపల్లి గ్రామంలో దారుణ హత్య జరిగింది.బుధవారంరాత్రి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గంపల బాలేష్ 45ను అదే గ్రామానికి చెందిన అప్పల సాయిలు హత్య చేశారు.గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద ఉన్న బాలేష్ ను సాయిల గొడ్డలితో నరికి అతి దారుణంగా హత్య చేశారు.అనంతరం తాను బాలేష్ ను హత్య చేసినట్లు వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో నిందితుడు లొంగిపోయారు.వివరాలు సేకరించిన పోలీసులుఅదేరాత్రి గ్రామానికి చేరుకొని విచారించగా గ్రామ సమీపంలో బాలేష్ మృతదేహం రక్తపుమడుగులో కనబడడంతో కేసు నమోదు చేసిన పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివాహేతర సంబంధమే బాలేష్ హత్యకు దారి తీసినట్లు గ్రామస్తులు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడడంతో గురువారం ఎలాంటి ఘర్షణ జరగకుండా వెల్దుర్తి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు భార్య ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

– ఎంపీడీవో ఉమాదేవి



మెదక్ జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక)జనవరి29

మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎంపీడీవో ఉమాదేవి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎంపీ ఓ నవీన్, విజయ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కొండాపూర్ గ్రామంలో మద్యం అమ్మకూడదని గ్రామసభలో తీర్మానం

-ప్రజలు సహకరిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా. సర్పంచ్. మూడ వినోద రవీందర్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 29 (తెలంగాణ పత్రిక )

శంకరంపేట మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామసభలో గ్రామంలో మద్యం అమ్మకూడదని తీర్మానం చేశారు. గురువారం. గ్రామ సర్పంచ్ మూడ వినోద రవీందర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. మంచినీటి సమస్య, వీధి దీపాలు, మురికి కాలువలు శుభ్రపరచడం, గ్రామంలో మద్యం అమ్మకూడదని గ్రామసభలో తీర్మానం చేశారు. వివిధ సమస్యలపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర మల్లేశం, జిపిఓ వెంకటేశం, మూడ వెంకటేశం, కుంట సిద్దమ్మ. శేఖులు, మంగలి స్వరూప. ఆగమయ్య, వడ్ల సందీప్ చారి, గోపని సంతోష్, రంగి రాధిక బాలేష్, అంగన్వాడి టీచర్ శారద, సి ఏ రవళి, ఆశా వర్కర్స్ ఎసుమని, లలిత, ఫీల్డ్ అసిస్టెంట్ యాట నాగులు, గ్రామ మహిళా మండలి సభ్యులు మూడ పోచమని, గ్రామ ప్రజలు దొంత కృష్ణ, కుంటశేఖర్, మూడ నాగరాజు, నర్సా గౌడ్,బ్యాగరి సిద్ధిరాములు, రమేష్, సత్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 50 సంవత్సరాల వీణవంక మినీ మేడారానికి తరలివచ్చిన అశేష భక్తాజనం

– పోలీస్ బందోబస్తు నడుమ గద్దెకు చేరిన సమ్మక్క -సారలమ్మలు..

– గురువారం సాయంత్రం మొదలైన వనదేవతల మొక్కులు..

వీణవంక ప్రతినిధి, జనవరి 29 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వీణవంక, పోతిరెడ్డిపల్లి, కోర్కల్,చల్లూరు, ఎల్బాక – గంగారం గ్రామాలలో సమ్మక్క -సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సమ్మక్క తల్లి గద్దెలపై ప్రతిష్టాపన గ్రామ గ్రామాన కన్నుల పండుగగా జరిగింది. వీణవంక మండల కేంద్రంలోని జరుగుతున్న సమ్మక్క సారమ్మ ఉత్సవాలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వీణవంక మినీ మేడారం ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. ఈ ఉత్సవాలలో రాష్ట్ర మంత్రులు, ప్రవాస భారతీయులు, విఐపి ల దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. వీణవంక మినీ మేడారం నిర్వహణ ఏర్పాట్లు, భక్తులకు ఏ లోటు రాకుండా చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి, యుఫ్ టి వి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి ఘనంగా ఏర్పాటు చేశారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో సమ్మక్క -సారలమ్మ జాతర ఏర్పాట్లు చైర్మన్ పరిపాటి లక్ష్మారెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాటు చేశారు. అలాగే



కోర్కల్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ప్రవాస భారతీయుడు కర్ర హరిన్ రెడ్డి ఘనంగా ఏర్పాట్లు చేశారు. అనంత కోటి భక్త జనానికి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన వీణవంక మినీ మేడారం జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. రెండవ రోజున సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా సమ్మక్క తల్లి గద్దెకు కోయ పూజారుల సమక్షంలో ఘనంగా ప్రతిష్టాపన జరిగింది. వనజాతర, జన జాతర, గిరిజన మహా జాతర, వీణవంక మినీ మేడారం జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కాగా, మొదటి రోజున బిడ్డ సారలమ్మ గద్దెలపై ఆశీస్సులు కాగా, రెండవ రోజు గురువారం సమ్మక్క తల్లి ఆగమనాన్ని భక్తుల సంతోష సంబరాలతో, డప్పు చప్పులతో, ఒగ్గడోల సవ్వలతో వీణవంక పురవీధుల గుండా బయలుదేరుతూ, అశేష



భక్త వాహిని నడుమ, శివశక్తుల పూలకాలతో, మహిళలు పెద్ద ఎత్తున నిండు బిందెలతో అమ్మవారికి నీరు ఆరగిస్తూ స్వాగతం పలుకుతూ, అమ్మవార్లను ఆలింగనం చేసుకుంటూ, పసుపు, కుంకుమ తిలకంగా ధరిస్తూ, సర్వ దోషాలు నివృత్తికై, అమ్మ వార్ల ఆశీర్వాదం పొందుతూ, వీణవంక పురవీధుల గుండా, అశేష భక్త జనావాహిని నడుమ, సార్లమ్మ తల్లిని గద్దెకు ప్రతిక్షేపించడం భక్తులకు మరుపురాని మధుర క్షణాలు, పంచభూతాల సాక్షిగా, అష్టదిక్పాలక సాక్షిగా, సబ్బండవర్గాల భక్తజనం,కోయ పూజారుల సమక్షంలో, వీణవంక పోలీస్ వారు గట్టి బందోబస్తు సహకారంతో అమ్మవారిని గద్దెకు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా, భక్తి పరవశంతో అమ్మ వార్లను గద్దెలపై ఘనంగా ప్రతిష్టించారు. అనంతరం సమ్మక్క- సారలమ్మ భక్తులు క్యూ లైన్ లో నిలబడి మొక్కులు చెల్లించుకోవడం ప్రారంభించారు.

## శివంపేట్ పోలీస్ స్టేషన్ అకస్మికంగా తనిఖీ

-జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 29 జనవరి

శివంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఈ రోజు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారు శివంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, వాటి నమోదు, భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే రికార్డుల నిర్వహణ, కేసుల పురోగతి, విధుల నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, శుభ్రత, భద్రతతో పాటు ప్రజలకు అనుకూల వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని తెలిపారు. చట్టసువ్యవస్థల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని, ఎప్పటికప్పుడు




అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.తనిఖీ అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ ఏఎస్ఐ సాయిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయితంగా నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించాలి

– జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక:

మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డితో కలిసి నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు షెడ్యూల్ తయారు చేయాలని డీఈఓకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ ప్రక్రియలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి 24, 48, 72 గంటల నివేదికలను తప్పనిసరిగా అందజేయాలని ఎంసిసి నోడల్ అధికారికి సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ 903063 2608 ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రానికి కాల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు ఫణీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ



ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన తరహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాలని సూచించారు. ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, భద్రత, తరలింపులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యయ పరిశీలకులు ఎన్ రమేష్,

## భూపాలపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పరిశీలించిన

– జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక:

భూపాలపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని ఆయన నేరుగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్లు దాఖలు చేయుట లో సలహాలు, సూచనలు కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు జనవరి 30వ తేది చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండే ఆవకాశం ఉంటుంది కాబట్టి ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి, క్యూలైన్లు సక్రమంగా నిర్వహించాలని, చట్టబద్ధమైన విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నామినేషన్లు వివరాలు రిజిస్ట్రర్ లో నమోదు చేయాలని, సమయం నమోదు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటిలోటుపాట్లుఉండకూడదని, పోలీస్ శాఖతో సమన్వయం పెంచి శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించాలని



సూచించారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రిటర్నింగ్ అధికారులు, మున్స.

## మిర్యాలగూడలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన యువనేత సిద్ధార్థ

**- 50మంది కార్యకర్తలు గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన సిద్ధార్థ**



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 29:(తెలంగాణ పత్రిక):-

పట్టణంలోని 22వ వార్డు హనుమాన్ పేటలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని యువనేత నల్లమోతు సిద్ధార్థ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన సుమారు 50మంది వివిధ పార్టీల కార్యకర్తలు మరియు యువకులు బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. వీరందరికీ నల్లమోతు సిద్ధార్థ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 22వ వార్డు అభ్యర్థి పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వర్ రావు, కూరపాటి సాంబశివ రావు, పెండ్యాల పద్మ, పోలా నాగార్జున్, మాదురి శ్రీను, సోమగాని శ్రీను, భీమా వెంకటేశ్వర్లు, గంధం వెంకయ్య నాయుడు, రమేష్ బాబు, బండి నరేష్, కిరణ్, రజిత, పిండిమిల్ పద్మ, నాగమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిన్నటి నుండి ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

**- సమ్మక్క గద్దె సమయానికి కోటికి మించే అవకాశం.**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

ఏటూరునాగారం(మేడారం) జనవరి 29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





మేడారం సమ్మక్కసారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, ఈరోజు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరణ**

మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు.

**బాసరభద్రాచలం టెంపుల్ సర్క్యూట్**

దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.

**జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిక**

జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్పలక్నవరంజంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

**మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం**

మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి,ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి**

సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయ పడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.

**శనివారం వనప్రవేశం**

శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటి వరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## సంగారెడ్డి ఏడో వార్డుకౌన్సిలర్ గా శరత్ యాదవ్ నామినేషన్ దాఖలు

సంగారెడ్డి జనవరి 29, (తెలంగాణ పత్రిక) న్యూస్...



సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డు అభ్యర్థిగా శరత్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. బి ఆర్ ఎస్ నుండి ఆయన దాఖలు చేసిన 7 వార్డు అభ్యర్థిగా కల్వకుంట శరత్ నామినేషన్ చేయడం జరిగినది. అందువలన ఆయన చేసిన మంచి పనులు, మరియు పదిమందిలో పలుకుబడి ఉన్నటువంటి మనిషి కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచేది మాలో ఉన్నానని తెలియజేయడం జరిగినది, ఇలాంటి అప్పుడు ప్రజలు కూడా అందరూ ఆశీర్వదించి ఏడవ వార్డు అభ్యర్థిగా శరత్ యాదవ్ ను గెలిపించగలరని ప్రార్థిస్తున్నానని అందరు ప్రజలకు పత్రిక మిత్రులకు అందరికీ నా యొక్క నమస్కారాలు తెలుపుతూ గెలిపించగలరని ప్రార్థిస్తున్నారు. ఇలాంటి అప్పుడు అభ్యర్థులు కూడా అతనికి ఓటు వేసి వాడు సభ్యునిగా ఎన్ను కోగలరని కోరడం జరిగినది. గెలిచినట్లయితే ఊర్రూపురేఖలు మార్చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఇట్లాంటప్పుడు హామీలు ఇచ్చిన వారిని గెలిపివ్వడం మంచిదని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు





**- పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

తెలంగాణ పత్రిక జనవరి 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్ టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకుడు సామ్రాట్ గుప్తా కుమారుడు తర్షిత్ తేజ ను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని, రోడ్డు ప్రమాదం జరిగిన తీరును సామ్రాట్ ను అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హర్షిత్ తేజ తన బంధువులతో కారులో వెళుతుండగా లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో తర్షిత్ తేజ కుడికాలు, కుడి చేయి విరిగాయి. పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో రేపు సర్జరీ చేయనున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య సామ్రాట్ కు అతని భార్యకు ధైర్యం చెప్పి మందుల ఖర్చుల కోసం ఐదు వేలు సహాయం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వండి

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన లింగంగౌడ్**



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 29:(తెలంగాణ పత్రిక):-

ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాలని కోరుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని ఇప్పుడు హడావుడిగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తూ బీసీలకు అన్యాయం చేయవద్దని అన్నారు. రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వడం వీలు కాకపోతే పార్టీ తరపున బీసీలకు 42 శాతం టికెట్లు కేటాయిస్తామని గతంలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తీరా ఎన్నికల జరుగుతున్న సందర్భంగా ఆ ప్రస్తావన గురించి మాట్లాడకపోవడం బాధాకర మన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ముత్యం గౌడ్,బహుజన విద్యార్థి సమితి రాష్ట్ర అధ్యక్షులు రవి కిరణ్,బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు.

## లావుడి తండా గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ





మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 29:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ మండలం లావుడి తండా గ్రామపంచాయతీ నందు నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటే అన్ని సాధించుకోవచ్చని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. పరువులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అబ్దుల్ రహీం ను పరామర్శించిన కొండూరి గాంధీ రావు పర్ష హన్మండ్లు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్ కేబుల్ టీవీ న్యూస్ విలేకరి అబ్దుల్ రహీం తల్లి ఇటీవల మరణించగా గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ రావు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మండ్లు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.

## మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమకం

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఉత్తర్వుల మేరకు నియామకం**

**- పత్రిక రంగంలో 43 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం**

భిక్కనూరు,జనవరి 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాభిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఇటిక్యాల ఇంద్రసేనారెడ్డి పత్రిక రంగంలో 43 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం, తనదైన శైలిలో నడిచిన వ్యక్తి, కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల "మీడియా మ్యానిటరింగ్ కమిటీ" సభ్యునిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు, జిల్లాలో పలు మున్సిపాలిటీలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో చెల్లింపు వార్తల కోసం వివరాలను సేకరించి జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తారు, స్వేచ్ఛగా నిష్పక్షికంగా ఎన్నికలు జరిగేలా చూసి ధ్రువీకరిస్తారు. ఈ క్రమంలో ఇంద్రసేన మాట్లాడుతు నాపై ఉన్న నమ్మకాన్ని ధర్మంతో ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం నడుస్తూ విది నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకారం అందించే భాగ్యం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు.

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి ,జనవరి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని ఐడీఓసీ భవనంలోని 21వ గది నంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (వీజవీజ) మీడియా కేంద్రాన్ని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ ప్రారంభిoచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోజువారీ వివిధ దినపత్రికలు, చానళ్లలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్‌ను గుర్తించి, వాటిని సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం మీడియా పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల, ఉర్దూ మైనారిటీ అధికారి మహ్మద్ అర్షద్ అలీ, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం'

సదాశివనగర్, జనవరి29(తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ మండల 2026 విద్యా సంవత్సరానికిగాను ప్రస్తుతం 6వ తరగతి నుంచి 10వ తరగతిలో అడ్మిషన్ పొందడానికి విద్యార్థినీవిద్యార్థులు ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజీరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న నిర్వహిస్తున్నామని, హాల్‌టికెట్లు ఏప్రిల్ 9 వరకు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

## సంగారెడ్డి 13 వార్డు మున్సిపల్ ఎన్నికల్లో బేగరి, వీణ, కృష్ణ అనే దంపతులు



జనవరి29(తెలంగాణ పత్రిక):

13వ వార్డు కాంగ్రెస్ తరపున నామినేషన్ వేయడం జరిగినది. జగ్గారెడ్డి ఆదర్శ ప్రియుడుగా ఉన్నటువంటి కృష్ణ అనే దంపతులకు అండగా ఉన్న ఆయన్ను తలుచుకొని నామినేషన్ దాఖలు చేయడం జరిగినది. మీది ఏమైనా కాంగ్రెస్ చేస్తున్నటువంటి మంచి పనులతో మేము ఖచ్చితంగా గెలుస్తామని నమ్మకంతో నామినేషన్ దాఖలు చేశామని వారు తెలిపారు. జగ్గారెడ్డి అండదండలు ఉన్నంతవరకు మేము ఓడిపోవడం అసాధ్యమని వారు తెలిపారు. ఏదానికైనా ముందుండి నడిపించేది ఆయన నేనని అలాంటప్పుడు ఆయన చెప్పినందుకు గాను మేము నామినేషన్ దాఖలు చేయడం జరిగినది అలాంటప్పుడు గెలుపు ఓటములు సహజం కానీ ఖచ్చితంగా గెలిచి తీరుస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## కార్యకర్తల పార్టీ అభిమానుల కోరిక జనం మెచ్చిన నాయకుడు బలమైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ చైర్మన్ పీఠం కొప్పుల వేణారెడ్డి కే ఇవ్వాలి

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 29

సూర్యాపేట రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడు ఆ రాముడు కి లక్ష్మణుడు ఎలాగో దామన్నకు అలాగా వేనన్న ,భక్తిలో హనుమంతుడుల వేనన్న, దామన్న భక్తుడు. దామన్న సేనలకు సర్వ సైన్యఅధ్యక్షుడిగా ఉంటూ దామన్న కోసం 40 సంవత్సరాల నుండి దామన్న అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడిగా ఉంటున్న వ్యక్తి కోప్పుల వేనారెడ్డి. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్‌యు ఐలో స్టూడెంట్ లీడర్ గా కొనసాగుతూ దామన్న కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ కోసం బలంగా పనిచేసిన వ్యక్తి వేనరెడ్డి.ప్రస్తుతం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సూర్యాపేటకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దామన్నా ఆశీస్సులతో ఎప్పుడో పెద్ద పెద్ద పదవులు వచ్చే అవకాశం ఉన్న దామన్న అనుచరుడుగానే కొనసాగాడు .ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్ లాంటి పదవులు పొందే అవకాశం వచ్చిన అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పిన తాను దామన్న సేవకునిగా ఉంటానని చిరునవ్వుతో చెప్పిన వ్యక్తి. చాలామంది ముఖ్యమంత్రులతో వేనా అని పిలిపించుకునే చనువు ఉన్న వ్యక్తి కొప్పుల వేనారెడ్డి. దామన్నకు బలంగా ఉండే సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గం ప్రతి గల్లీ కార్యకర్త నుండి వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్లు ,సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్మన్ లు కార్యకర్తలను గుర్తు పెట్టుకొని పేరు పెట్టి పిలిచే వ్యక్తి వేణరెడ్డి. రెండు నియోజకవర్గాల పార్టీ కార్యకర్తల మీద అంత గ్రిప్ ఉన్న వ్యక్తి, దామన్న పిలుపుమేరకు మామూలు కార్యకర్తలను నాయకులుగా తయారు చేసిన వ్యక్తి కొప్పుల వేన రెడ్డి. దామన్న తనయుడు సర్వోత్తమ్ రెడ్డి మెచ్చిన వ్యక్తి వేనారెడ్డి, దామన్న సేవలో తన కుటుంబానికి కూడా చాలా తక్కువ సమయం కేటాయించి తన నమ్ముకున్న వ్యక్తి కోసం పని చేసిన వ్యక్తి వేన రెడ్డి.నియోజకవర్గంలో తన గురువు దామన్న స్వల్ప ఓట్ల తేడాతో త్రిముక పోటీ లో ఓడిపోవడంతో ఇక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటం, ప్రోటోకాల్ బలమైన లీడర్ ఇక్కడ సూర్యాపేటలో లేకపోవడం వలన ఇక్కడ లోకల్ గా అందుబాటులో ఉండటానికి రాంరెడ్డి దామన్న తన ప్రియ శిష్యుడని కోప్పుల వేణారెడ్డిని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించు కున్నారు. తరువాత కొద్ది రోజులలో తమ ప్రియతమ నాయకుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి స్వర్గస్తులు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దదిక్కులు కోల్పోయి బాధపడుతున్నారు. ప్రస్తుతం జరగబోవు మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో కార్యకర్తలు ఎక్కువగా ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి యొక్క బాగోగుల కోసం శ్రమించే నిత్య కష్టపరుడు మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఉంటే బాగుంటుందని కోరుకుంటున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కంటే మున్సిపల్ చైర్మన్‌గా ఉంటే వందల కోట్ల తో సూర్యాపేటను అభివృద్ధి చేయవచ్చని పార్టీ అభిమానుల కార్యకర్తల ప్రజల కోరిక మేరకు మున్సిపల్ బరిలో వేన రెడ్డి ఉండాలని కోరుకుంటున్నారు.నాయకుడికి నమ్మిన పార్టీకి పార్టీ గెలిచిన ఓడిన నేనున్నానంటూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన దామన్న వెంట ఉన్న వ్యక్తి వేనారెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశానుసారం కార్యకర్తల సర్వ సైన్య అధ్యక్షుడిగా ఉండి కార్యకర్తలకు పార్టీ నాయకులకు సేవ చేస్తున్న నాయకుడు కొప్పుల వేణారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఉంటే సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతోఅత్యధిక నిధులు తీసు కొచ్చి అభివృద్ధి చేసే అవకాశం బలమైన నాయకుడు మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఉంటే ఉంటుందని సూర్యాపేట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎక్కువగా కోరుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశానుసారం సూర్యాపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కష్టపడిన వ్యక్తి కొప్పుల వేన రెడ్డి. బలమైన నాయకుడు కార్యకర్తల నేత పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఉంటే ప్రతిపక్షాన్ని వచ్చే ఎన్నికలలో బలంగా తయారు కాకుండా ఉంటుందని, మామూలు వ్యక్తులు ఉంటే ప్రతిపక్షం ఇంకా బలంగయి పార్టీకి ఇబ్బందులు అవుతాయని అందుకే ప్రజలతో కార్యకర్తలతో అభిమానులతో అత్యధిక సంబంధాలు కలిగినటువంటి బలమైన నాయకుడు కొప్పుల వేనారెడ్డి మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అభిమానులు కోరుకుంటున్నారు.




## పాడిచన్ పల్లిలో పశువైద్య శిభిరం విజయవంతం

పాపన్నపేట, ప్రతినిధి జనవరి29:(తెలంగాణ పత్రిక )

పాపన్నపేట మండల పరిధిలోని పోడ్చన్ పల్లి గ్రామంలో గురువారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాపశు వైద్య పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఎర్ర వెంకయ్య (యేసు),జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం తో 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని,మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులు లాభ పడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజుల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి,పాపన్న పేట పశువైద్య అధికారి డాక్టర్ స్వామ్య రెడ్డి,కొడపాక



పశు వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్, జే.వి.ఓ సతీష్ కుమార్ , శివాజీ,పులి సురేష్,సమీర్, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి ,గోపాల మిత్రలు ఎం.డి సరిపోద్దిన్,కే.సాయిలు గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 29 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ లో నిర్వహించిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలు ఉత్సాహభరితంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ తో కలిసి బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా జీవితాన్ని తీర్చిదిద్దే గొప్ప పాఠశాలలని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, సహనం, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. ఆరోగ్యమైన శరీరంలోనే బలమైన ఆలోచనలు పుడతాయని, అందుకే చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గెలుపు క్షణిక ఆనందాన్ని ఇస్తే, ఓటమి జీవితాంతం ఉపయోగపడే అనుభవాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ప్రతి పోటీ విద్యార్థులను మరింత బలంగా, ధైర్యంగా మార్చుతుందని చెప్పారు. మైదానంలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి ఇప్పటికే విజేతేనని అభినందించారు. విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించి, స్పష్టమైన లక్ష్యాలతో కష్టపడి సాధన చేస్తే అసాధ్యం అన్న మాటే ఉండదని అన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్, పరస్పర గౌరవాన్ని




పెంపొందించి మంచి పౌరులుగా తయారుచేస్తాయని తెలిపారు. చదువులోనూ, ఆటలోనూ సమతుల్యత సాధించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో MEO నాగేశ్వర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసం బాబు,సెల్వన్ ఫాదర్,MDR ఫౌండేషన్ అధ్యక్షులు మధు, ప్రవీణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, MPR యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..

వీణవంక ప్రతినిధి, జనవరి 29(తెలంగాణ పత్రిక ).

వీణవంక కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క -సారాలమ్మ జాతర లో గురువారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని, హుజురాబాద్ ఏసీపీ మాదవి ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి సమ్మక్క -సారమ్మ జాతర హైకోర్టు ఉత్తర్వుల మేరకు పాడి రామకృష్ణారెడ్డి, పాడి ఉదయ నందన్ రెడ్డి ధర్మకర్తలు గా కొనసాగుతున్న సందర్భంలో, వీణవంక గ్రామ సర్పంచును జాతర ఏర్పాటులో ప్రక్కన పెట్టడంపై, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపిస్తూ, సమ్మక్క- గద్దె పై ఉండడంతో, పోలీసులు ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో ముందస్తు జాగ్రత్తతో కుటుంబ సమేతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి

తెలంగాణ పత్రిక జనవరి 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరికి

– ప్రతిష్టాత్మక 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు 2026'

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 29 తెలంగాణ పత్రిక




విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరికి ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరణతో, ఈయూ మీడియా ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్'లో ఆయనకు 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు 2026'ను ప్రదానం చేశారు. విద్యాబోధనలో వినూత్న విధానాలను అమలు చేస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి త్రివేణి టాలెంట్ స్కూల్స్ చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును అందజేశారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా IIT, NEET ఫౌండేషన్ కోర్సుల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. యువతను కేవలం విద్యలోనే కాకుండా క్రమశిక్షణ, విలువలు, నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమని డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ అవార్డు లభించడంపై త్రివేణి టాలెంట్ స్కూల్స్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రత పాటించి కుటుంబాలకు బాసటగా ఉండాలి

కామారెడ్డి ,జనవరి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కుప్రియల్ లో ని మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే పాఠశాల నందు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఇర్షాద్, కృష్ణ తేజ మరియు రఫీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా, బస్సులు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సరళమైన భాషలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఏబీసీ స్పేసరీ ప్రారంభం

– ఎంపీ జితేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం.

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక.



హైదరాబాద్, శంషాబాద్‌లో గురువారం నాడు జితేందర్ రెడ్డి అన్న పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి చేతుల మీదుగా ఏబీసీ స్పేసరిని ప్రారంభించారు. సంపూర్ణ గృహ ఉత్పాదనల కోసం ఒక ప్రీమియం గమ్యస్థానంగా ఏబీసీ స్పేసరీ, శంషాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జీవనశైలి, రియల్ ఎస్టేట్ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. విశాలమైన 75,000 చదరపు అడు గుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఏబీసీ స్పేసరీ, ప్రపంచ స్థాయి అభిరుచులు, హస్తకళ, వినూత్నతలను ఒకే చోటకి తీసుకువచ్చి, ఆధునిక ఇళ్ళ కోసం ఆలోచనాత్మకంగా రూపొందించిన ఉత్పత్తులను అందిస్తుందని ఏబీసీ గ్రూప్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ ముహమ్మద్ మదాని తెలిపారు. జాక్వార్ గ్రూప్ డైరెక్టర్, ప్రమోటర్ రాజేష్ మెహ్రాతో పాటు, పలువురు ప్రముఖులు, పరిశ్రమ నాయకులు, ముఖ్య ప్రజా ప్రతినిధులు, ఈ ప్రాంతం నలుమూలల నుండి వచ్చిన విశిష్ట అతిథులు ఈ ఘన ప్రారంభోత్స వానికి హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవం ప్రపంచ స్థాయి డిజైన్, మౌలిక సదుపాయాలు, ప్రీమియం జీవన అనుభవాలకు కేంద్రంగా హైదరాబాద్ కు పెరుగుతున్న ప్రాముఖ్యతను చాటిచెప్పింది. అదే సమయంలో ఇంటి మెరుగుదల, జీవనశైలి రిటైల్ కోసం ఒక కొత్త గమ్యస్థానంగా శంషాబాద్ ఆవిర్భవించింది. ప్రారంభోత్సవంలో ఏబీసీ గ్రూప్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ శ్రీ ముహమ్మద్ మదాని మాట్లాడు తూ, "హైదరాబాద్ నగరం వృద్ధి, ఆకాంక్ష, ఆవిష్కరణల స్ఫూర్తిని సూచిస్తుంది. ఇది మా దార్శనికతకు సంపూర్ణంగా సరిపోతుంది. ఏబీసీ స్పేసరీతో, ఉత్పత్తులకు మించి,సంపూర్ణ గృహ పరిష్కారాలను అందించే గమ్యస్థానాన్ని సృష్టించడానికి మేం ప్రపంచ నైపుణ్యం, స్థానికుల మనోగతాలను ఒకచోట చేర్చుతున్నాం. మా కస్టమర్లు, భాగస్వాములు, కమ్యూనిటీల కోసం నాణ్యత, నమ్మకం, నిజమైన ఉభయతారక విధానం ద్వారా దీర్ఘకాలిక విలువను నిర్మించడంపైనే ఎల్లప్పుడూ మా దృష్టి ఉంటుంది" అని అన్నారు. ఏబీసీ స్పేసరీ అనేది ఏబీసీ గ్రూప్ ఇంటర్నేషనల్, పటేల్ మార్కెటింగ్ గ్రూప్, శుభ గృహ గ్రూప్ మధ్య శక్తివంత మైన భాగస్వామ్యం ఫలితంగా ఏర్పడింది, ఇది ప్రపంచ నైపుణ్యం, ప్రాంతీయ మార్కెట్ నాయకత్వం, లోతైన రియల్ ఎస్టేట్ అనుభవాన్ని మిళితం చేస్తుంది. ఈ స్టోర్ టైల్స్, శానిటరీవేర్, బాత్ ఫిట్టింగ్‌లు, కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లు, ఫర్నిచర్, లైటింగ్, తలుపులు, కిటికీలు మొదలుకొని స్మార్ట్ హోమ్ టెక్నాలజీ వరకు ఎండ్-టు-ఎండ్ హోమ్ సొల్యూషన్‌లను ఇది అందిస్తుంది. ఇది ఇంటి యజమానులు, ఆర్కిటెక్ట్‌లు, డెవలపర్లకు వన్ స్టాప్ డెస్టినేషన్‌గా ఉంటుందన్నారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా రూపొందించబడిన ఏబీసీ స్పేసరీ, ప్రముఖ అంత ర్జాతీయ, భారతీయ బ్రాండ్‌లను ప్రదర్శిస్తుంది. దీని వలన వినియోగ దారులు లీనమయ్యే, డిజైన్-ఆధారిత డిస్‌ప్లేల ద్వారా ప్రీమియం ఉత్పత్తులను అన్వేషించడానికి వీలు కల్పిస్తుందని. నాణ్యత, ఆవిష్కరణ, కస్టమర్-కేంద్రీకృతతపై బలమైన దృష్టితో, హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఇళ్లను ఎలా రూపొందించాలి, నిర్మించాలి, అనుభవించాలి అనే విషయంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం ఈ బ్రాండ్ లక్ష్యం. హైదరాబాద్‌లో ప్రారంభించడంతో, ఏబీసీ స్పేసరీ సంప్రదాయం, ఆధునికత మధ్య వారధిగా నగర ఖ్యాతిని బలోపేతం చేస్తుంది. ఇక్కడ వారసత్వం అనేది ప్రపంచ డిజైన్ ఆకాంక్షలను తీరుస్తుందని- అదే సమయంలో నివాసితులకు స్టైలిష్, ఆధారపడదగిన, సొగసైన జీవన ప్రదేశాలకు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న జీవనశైలిని అందిస్తుందన్నారు.

# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ పరిశీలన

వేములవాడ, జనవరి,29, తెలంగాణ పత్రిక.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ గురువారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, నోడల్ అధికారులు గీత, నవీన్ కుమార్, భారతి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.



## బోనకల్ పోలీస్ స్టేషన్‌లో VRM మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక జనవరి 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. వెంకన్న ఆధ్వర్యంలో VRM మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు మీడియా కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు సత్యమైన సమాచారాన్ని చేరవేయడంలో మీడియా బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, VRM మీడియా సంస్థకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో VRM మీడియా CEO ఎలుగోటి వెంకట్, బోనకల్ రిపోర్టర్ తుమ్మలపూడి శ్రీనివాసరావు, యాంకర్ మల్లెల శిల్ప చౌదరి, ఖమ్మం రిపోర్టర్ చిన్నంశెట్టి రాంబాబు పాల్గొన్నారు.ద

## వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి.

– ఎంపీడీవో రాజేందర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రోజున మండలంలోని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాబోవు వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ నిరంతరం తాగునీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ కార్యదర్శి సమన్వయంతో పనిచేస్తే గ్రామం అభివృద్ధిశగా పయనిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## బి.బి. చారి సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు!



జయశంకర్ భూపాలపల్లి జిల్లా

ప్రతినిధి తెలంగాణ పత్రిక:భూపాలపల్లి మున్సిపాలిటీ భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బేతోజు భరత్ కుమార్ చారి (బి.బి. చారి) ఇటీవల పరమపదించగా, సుభాష్ కాలనీలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.దఈ సందర్భం గా వారుమాట్లాడుతూ బి.బి. చారి క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు.పార్టీ బలోపేతానికి సలహాలు,సూచనలు అందిస్తూ గ్రౌండ్ లెవెల్‌లో అహర్నిశలు శ్రమించిన నాయకుడు బి బి చారి అని ఈ సందర్భంగా కొనియాడారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటు అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం చారి చిత్రపటానికి పూల మాలలు వేసి, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన గంప గోవర్ధన్

భిక్కనూర్,(తెలంగాణ పత్రిక )



కామారెడ్డి జిల్లాభిక్కనూర్ మండలం బాగిర్తిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల నాగలక్ష్మి భర్త స్వామి అనారోగ్యంతో ఈ నెల 26న మృతి చెందారు. ఈ విషాద ఘటన మండలవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ మాజీ కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. స్వామి మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి గ్రామానికి చేసిన సేవలను వారు స్మరించుకున్నారు.

## సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం తనిఖీ చేసిన న్యాయ పరిశీలకులు



సంగారెడ్డి జనవరి 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని ఎన్నికల వ్యాయ పరిశీలకులు రాకేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల స్వీకరించి విధానంపై కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చిన నామినేషన్లకు వచ్చినటువంటి కార్యకర్తలకు నీటిని సరఫరా చేయాలని తెలిపారు అలాగే అందరూ వెళ్లకుండా ఓన్లీ నామినేషన్లు వేసే వారే వెళ్లాలని ప్రపోజ్ చేసేవారు ఒకరు ఉంటే చాలని తెలిపారు ఏర్పాట్లపై డిస్క్ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగినది.

## సి ఆర్ పి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు



మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 29:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మాడుగులపల్లి మండల లో ఏపీఎం మధుసూదన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సీనియర్ సీఆర్పీ శిక్షణ కార్యక్రమానికి ఏర్పాటు చేయడం జరిగింది ఆ యొక్క శిక్షణ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి హాజరు అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంఘబంధం సభ్యులు మంచిగా పని చెయ్యాలి అని. అందరికీ లోన్స్ అందించే విధంగా చూడాలని. రికవరీ 100 శాతం ఉండాలి అని తెలియజేశారు. సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచిస్తూ గ్రామాలలో మరుగుదొడ్లు లేని వారు ఉపాధి హామీ ద్వారా నిర్మించుకోవాలని 12000 రూపాయలు ప్రభుత్వం నుండి సహాయం అందుతుంది అని తెలియజేశారు. పెన్షన్స్ లేని వారు పెన్షన్స్ కొరకు ఎంపీడీఓ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని మహిళలతో దరఖాస్తు చేయించాలని తెలియజేశారు. మరియు ప్రభుత్వం అన్ని సంఘభంధం లకు వివో కార్యాలయాలు కట్టిస్తుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య తరపున శేఖర్ రెడ్డి కి శాలువ కప్పి సన్మానం చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి సీనియర్ సీఆర్పీ లు ఇంచార్జి డీపీఎం సోమయ్య, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శి కోషకారుల తో పాటు. అన్ని సందర్భంగా అధ్యక్షులు ఏపీఎం సీసీ ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవం





మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 29:(తెలంగాణ పత్రిక):-

జాతీయ రహదారి భద్రత మహోత్సవంలో భాగంగా మిర్యాలగూడలో గురువారం లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య శిబిరంలో కంటి పరీక్షలు మరియు ఇతర ఆరోగ్య పరీక్షలు ఏర్పాటు చేసినారు ఏర్పాటు చేశారు లారీ ఓనర్స్ , డ్రైవర్లు మరియు క్లీనర్లు లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారికి అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎన్ వాణి, అధికారి లావణ్య, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సతీష్, లతోపాటు వైద్య నిపుణులు డాక్టర్ నిపున్ మరియు అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, మరియు ప్రధాన కార్యదర్శి మర్రి సురేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి నవీన్ కుమార్, జాయింట్ సెక్రటరీ రామ భద్రరెడ్డి, ఓనర్లు బాలకృష్ణ, యాదగిరి రెడ్డి, సంధినేని రవీందర్ రావు, మహబూబ్ ఖాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టివాగు శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు పోటెత్తిన జనసంద్రం





- గద్దెల పై కొలువు దీరిన వనదేవతలు
- శివసత్తుల పూనకాలు, తల్లులకు యాటపోతులు, కోళ్ల బలిదానాలు
- లక్షలాదిమంది భక్తుల కోలాహలం
- ఒకానొక దశలో 365 జాతీయ రహదారి పై ట్రాఫిక్ జామ్

పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం జనవరి 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, జగన్నాయకుల గూడెం శివారు, వట్టివాగు చింతలగట్టు శ్రీశ్రీ సమ్మక్క, సారలమ్మ మహా జాతర గురువారం అత్యంత వైభవంగా కొనసాగింది. గురువారం శ్రీశ్రీ సమ్మక్క, సారలమ్మ పూజారులు దారం సిద్దు ఆధ్వర్యంలో, మట్టేవాడ అడవి ప్రాంతంలోని సూర్యుని గుట్ట నుండి సమ్మక్క తల్లిని ఆదివాసుల సాంప్రదాయం ప్రకారం రహస్య పూజలు నిర్వహించి, కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్క దేవతను గురువారం రాత్రి డప్పు చప్పుళ్ళు, డోలు వాయిద్యాలతో, నుత్యాలు చేస్తూ, శివసత్తుల పూనకాలతో అమ్మవారిని గద్దెలపై ప్రతిష్టించారు. ప్రతిష్టించిన అనంతరం పూజారులు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుని కోళ్లు, యాటపోతుల ను బలిచ్చారు. తల్లి రాకతో ఆలయ ప్రాంగణమంతా శివసత్తుల పూనకాలతో మారు మ్రోగింది. నేషనల్ హైవే 365 రహదారి ప్రక్కనే చింతల గట్టు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుచుండడంతో వాహనదారులకు అంతరాయం ఏర్పడి, భారీగా ట్రాఫిక్ జామ అవ్వడంతో కొంత ఇబ్బంది పడ్డారు. దీన్ని గమనించిన స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్ అధికారి, ఎస్సై బి. గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతరను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జాతరలో వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలి

- స్కానింగ్ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షించాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 29, తెలంగాణ పత్రిక



జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లు, నూతన ప్రైవేట్ దవాఖానలకు అనుమతుల జారీ, నవజాత శిశు మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షించాలని, భ్రూణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీ సీ ఎన్ బీ యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భ్రూణ హత్యలతో మగ, ఆడ పిల్లల లింగ నిష్పత్తిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ఆడ అయినా.. మగ అయినా ఒకటేనని, ఇద్దరూ సమానమేనని స్పష్టం చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పరిణామాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల రేడియాలజిస్ట్ లు, ల్యాబ్ టెక్నిషియన్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని, ఆయా ఆసుపత్రులకు మున్సిపల్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని అనుమతులు ఉన్న వాటికి నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు జారీ చేస్తామని తెలిపారు.

**నవజాత మరణాల జరగకుండా చర్యలు**

జిల్లాలో నవజాత మరణాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో జరిగిన నవజాత శిశువుల మరణాలపై సమీక్ష చేశారు. ఆయా శిశువుల తల్లి ఆరోగ్య పరిస్థితి, ఇంతకుముందు ఎందరు పిల్లలు ఉన్నారు. నవజాత శిశువుల మరణానికి కారణాలపై వివరాలు సేకరించారు. పిల్లల జననాల మధ్య కచ్చితంగా నిర్ణీత సమయం ఉండాలని, దీంతో తల్లి, పుట్టబోయే బిడ్డకు ఎంతో మేలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. నవజాత పిల్లల సంరక్షణ, పాలు పట్టించడం, మిగితా అంశాలపై బాలింతలు, కుటుంబ సభ్యులకు వివరించాలని తెలిపారు.

**సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి..**

ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని, అత్యధికంగా ప్రసవాలు జరిగేలా తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహిం చాలని, అత్యవసరమైన పక్షంలోనే సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగిం చాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో జరగకూడదని పేర్కొన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశ కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు.సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్, డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ శోభారాణి, ఎన్జీఓ ప్రతినిధి భాస్కర్, ఆయా మండలాల వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

## మాతృ మరణాలు శిశు మరణాల పై సమీక్షించిన అడిషనల్ కలెక్టర్ మధుమోహన్

కామారెడ్డి ,జనవరి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డిజిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో గురువారం అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలల కొకసారి నిర్వహించే మాతృ మరణాలు, శిశు మరణాలు, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. జిల్లాలో ఏప్రిల్ నుండి డిసెంబర్ 2025 వరకు మొత్తం 8 మాతృ మరణాలు సంభవించినట్లు తెలిపారు. వాటిలో 6 ఆసుపత్రుల్లో, ఒకటి ఇంటిలో, ఒకటి ప్రయాణ సమయంలో జరిగాయని వివరించారు. ఈ మాతృ మరణాలు దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (2), డోంగ్లి (2), బీర్కూర్, రాజంపేట, నిజాంసాగర్, పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున జరిగినట్లు తెలిపారు. మాతృ మరణాలకు గల కారణాలపై అడిషనల్ కలెక్టర్‌కు పూర్తి వివరాలు సమర్పించగా, గర్భిణీల ఆరోగ్య పరిస్థితులు, నిర్వహించిన పరీక్షలు, ఐరన్‌ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రల పంపిణీ, వినియోగం గురించి వివరించారు. మాతృ మరణాలకు ప్రధాన కారణాలుగా సెప్సిస్, సెప్టిక్ షాక్, మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్, అధిక రక్తపోటు, షుగర్, తక్కువ హెమోగ్లోబిన్, సెకండరీ పీపీహెచ్, ఐబీపీ వంటి కారణాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ మాట్లాడుతూ, మాతృ మరణాల కారణాలను గుర్తించి, ఇకపై అలాంటి మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడమే ఈ సమీక్ష సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గర్భిణీలకు రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, అధిక ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రసవానికి సంబంధించిన స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ఈసీజీ, 2డీ ఈకో, ఫీటల్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలని, సరైన సమయంలో సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంసీహెచ్ కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. జిల్లాలో 14 సీడీఆర్ (శిశు మరణాలు) జరిగినట్లు తెలిపారు. లింగంపేట్, బిబిపేట్ తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఈ మరణాలను నివారించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ విద్యా సూచించారు. జిల్లాలో మాతృ శిశు మరణాలు జరగకుండా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. టీహెచ్ఎస్ డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ పేషంట్ ఎడ్యుకేషన్ తప్పనిసరి అని తెలిపారు. ఎనీమియా ప్రమాదాలు, శిశువులకు పాలు ఇచ్చే సరైన పద్ధతులు, నిద్రపోతూ పాలు ఇవ్వకూడదని, రెగ్యులర్ ఏఎన్సీ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు. ప్రమాదకర లక్షణాలు కనిపించిన వెంటనే గర్భిణీలను జీజిహెచ్ లేదా ఎంసీహెచ్ కేంద్రాలకు రిఫర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయరాజ్, డాక్టర్ శ్రీలత, ఎండీఆర్‌సీడీఆర్ కమిటీ సభ్యులు ప్రమాదకర లక్షణాలు, నివారణ చర్యలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి పీహెచ్‌సీ నుంచి 50శాంపిళ్లు టీల్యాబ్‌కు పంపించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. సికిల్ సెల్ వ్యాధికి సంబంధించిన రక్త పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రతి ఏఎన్సీకి ఈసీజీ, టీఫ్,2డీ ఈకో, ఫీటల్ పరీక్షలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయరాజ్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ ఏమీ, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ ప్రవీణ్, డెమో వేణుగోపాల్, చలపతి, శ్రీధర్, నయీమ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబర్పేట అలీ కేఫ్ నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు రహదారి రూ.160 కోట్లతో లింక్ రోడ్ నిర్మాణం

- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ- ఆమోదం
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 29 తెలంగాణ పత్రిక



అంబర్ పేట అలీకేఫ్- ఉప్పల్ నల్ల చెరువు వరకు వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ మరో రహదారిని ఏర్పాటు చేయనున్నారు రూ.160 కోట్ల అంచనా వ్యయంతో పేస్-1 కింద పటేల్ నగర్ ఎస్టీపీ డీ మార్ట్ మీదుగా ఉప్పల్ నల్ల చెరువు వరకు ఈ లింక్ రోడ్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలుపగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది భారీ బడ్జెట్ తో ఈ రహదారి ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డిగారికి ఇతర ప్రభుత్వ పెద్దలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర


కామారెడ్డి, జనవరి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు, పోలీస్ బందోబస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం, మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బోధన్ మున్సిపల్ ఎన్నికల్లో మాజీ చైర్మన్ భర్త నామినేషన్ దాఖలు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 29..





నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని మునిసిపల్ ఎన్నికలలో భాగంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భర్త తూము పద్మజ శరత్ రెడ్డి 25.వ వార్డు నుండి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ దాఖలు 30. వ. తారీకుతో ముగియడంతో. ఈరోజు 35.వ వార్డు నుండి మాజీ చైర్పర్సన్ పద్మజ శరత్ రెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. భార్య భర్తలు ఇద్దరు కూడా ఒకేరోజు నామినేషన్ వేయడం జరిగింది వీరిద్దరు కూడా కాంగ్రెస్.పార్టీ నుంచి వేయడం జరిగింది

## అక్రమ సంబంధమే ప్రాణం తీసింది బండమీది పల్లెలో విషాదఛాయలు



- గ్రామంలో పోలీస్ బందోబస్తు
- శివంపేట్ ఎస్సై మధుకర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి,జనవరి 29 (తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధి శంషా రెడ్డి పల్లి తండా పంచాయతీ పరిధి బండమీది పల్లెలో ఓ వ్యక్తి హత్య గురైన సంఘటన బుధవారం అర్ధరాత్రి వెలుగులోనికి వచ్చిందని వెల్దుర్తి పోలీసులు శివంపేట్ ఎస్సై మధుకర్ రెడ్డి గురువారం తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండమీదిపల్లి గ్రామానికి చెందిన గంపల బాలేష్ 47 వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వరికి నీళ్లు పెట్టి వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన అప్పల సాయిలు భార్య తో అక్రమ సంబంధం ఉందని అనుమానముతో కట్టెతో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే పడి మృతి చెందినట్లు తెలిపారు. సాయిలు అదే రాత్రి వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో లొంగిపోయి తదనంతరం తూప్రాన్ పోలీస్ స్టేషన్ తీసుకురాగా తూప్రాన్ పోలీసులతోపాటు శివంపేట్ ఎస్సై మధుకర్ రెడ్డి తో కలిసి అదే రాత్రి బండమీద పల్లెకు వచ్చి శవం ఎక్కడుందో చూపెట్టడం జరిగిందని అన్నారు. గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. ఉదయం వరకు బానేష్ మరణించిన వార్త గ్రామస్తుల కు తెలియలేదని వారన్నారు. లొంగి పోయిన సాయిలు అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. బాలేష్ భార్య మానెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిమిత్తం శవాన్నించినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వరకు గ్రామంలో ఉద్రిక్త తగ్గేవరకు శవాన్ని బండమీదిపల్లికి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. అప్పల సాయిలు భార్య పిల్లలు ఇంటికి తాళం వేసి పరార్ లో ఉన్నట్లు తెలిపారు. బండమీది పల్లి గ్రామంలో విషాద ఛాయలు అల్ముకున్నాయి.



## కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలం స్వర్ణయుగం





- కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం సూర్యునిపై ఉమ్మి వేయడం లాంటిది
- తన్నీరు హరీశ్, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే

నంగునూరు, జనవరి 29(తెలంగాణ పత్రిక):

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి కాలం స్వర్ణయుగం లాంటిదని, కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం సూర్యుని మీద ఉమ్మి వేయడం ఒక్కటేనని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని సమ్మక్క సారలమ్మ జాతరలో గురువారం హరీశ్ రావు పాల్గొన్నారు. అమ్మవార్లకు బంగారం (బెల్లం) సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల దయతో మంచి పంటలు పండి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతు బంధు ఇస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం లేదని,కేవలం 12 గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని చెప్పారు. రైతులు మళ్ళీ వ్యవసాయ బావులు,బోర్ల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక ఎరువు బస్తాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని రోజూ ప్రశ్నిస్తున్నందుకు నోటీసులు పంపుతున్నారని తెలిపారు. ఈ రోజు కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారన్నారు. కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం అంటే సూర్యుని మీద ఉమ్మినట్లేనని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ప్రజల పక్షాన ఇంకా గట్టిగా కోట్లాడుతామన్నారు.

## మంజీర కళాశాలలో వైభవంగా ఫుడ్ ఫెస్టి వాల్



కామారెడ్డి , జనవరి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీర డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, దాదాపు 200 మంది విద్యార్థులు 350 కు పైగా వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యాభ్యాసంలోనే కాకుండా, పౌష్టికాహార తయారీ లోనూ ప్రతిభ చూపడం ఎంతో ఆనందకరమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డైరెక్టర్ సురేష్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్స్ జావిద్, రవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో 20 వార్డుగాను బి ఆర్ ఎస్ పార్టీ తరుపున 2వ రోజు 4 నామినేషన్ వేశారు





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)29/01/26

బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు బలపరిచిన అభ్యర్థులు. 4.7, 12,13,వ వార్డు అభ్యర్థులు అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించి నామినేషన్ వేయడం జరిగింది.

## ఐజ పట్టణ శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర గోడపత్రికలు విడుదల



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)29/01/26

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని ఐజ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా ఈరోజు ఉదయం శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర కమిటీ ఆధ్వర్యంలో జాతరకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేయడమైనది.. ప్రధానంగా తేది 06-02-2026 శుక్రవారం రోజు రథోత్సవం (తేరు) జరుగును.

## పైప్ లైన్ మరమ్మతు చేయించిన సర్పంచ్ డోలే సాయికుమార్

తెలంగాణ పత్రిక జనవరి 29: బోధన్ మండలం:



బోధన్ మండలం రాంపూర్ గ్రామంలో నెలకొన్న గత ఐదు ఏళ్లుగా వాటర్. ట్యాంక్ పైప్ లైన్ లీకేజీల మరమ్మతులకు నోచుకోక, లేక పోయింది పైపుల నుండి నీరు కారుతున్న చోట, పగుళ్లు లేదా రంధ్రాలను స్వయంగా సర్పంచ్ సాయికుమార్ పర్యవేక్షించి గ్రామ ప్రజల నీటి సమస్యలు గుర్తించినారు. ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి పైప్ లైన్‌లో లీకేజీలలో వృథా అవుతున్న త్రాగునీరు పైప్‌లైన్ ను మరమ్మతు చేయించారు. దీనివల్ల గ్రామంలోని నీటి ఎద్దడి సమస్య తీరి, ప్రజలకు ఊరట లభించింది.నీటి వృథాను అరికట్టి, ఇంటింటికీ నీరు అందేలా చేసినందుకు గ్రామస్తులు సర్పంచ్. సాయికుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఊర పండగకు మాజీ ఎమ్మెల్యే ను ఆహ్వానించిన సర్పంచ్



కామారెడ్డి ,జనవరి 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ గ్రామంలో శుక్రవారం నుండి గ్రామంలో ఉన్న అన్ని గ్రామ దేవతలకు జరగబోయే ఊర పండగ ను పురస్కరించుకొని గురువారం కామారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్ గంప గోవర్దన్ ని గ్రామ సర్పంచ్ ఐరేణి నర్సయ్య కామారెడ్డిలోని వారి నివాసంలో కలిసి ఊర పండగ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా సర్పంచ్ శుక్రవారం నుండి మంగళవారం వరకు 5రోజుల పాటు ఊర పండగ ఉంటుందని ఇట్టి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేణి నర్సయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నల్లపు శ్రీనివాస్,పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, మర్రి శేఖర్, వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్,నాగారపు ఎల్లయ్య,నేతుల మల్లేశం,కూర చంద్రం, కొండ అంజం తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపుదల కోసం కృషి చేయాలి.

- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు





సదాశివనగర్, జనవరి19(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థులలో విద్యా ప్రమాణాల పెంపొందించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలియజేశారు. గురువారం సదాశివనగర్ మండలం కల్వరాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి వివిధ రకాల కార్యక్రమాలను, రికార్డులను, పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ వేణుశర్మ,మండల విద్యాశాఖ అధికారి యోసేఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, సిఆర్పి నందురావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుజాత,సంతోష్ కుమార్, మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేనల్లుడి మోజులో నిద్రిస్తున్న భర్తను చంపి పరారైన భార్య!

- హత్య తర్వాత మానసిక దివ్యాంగుడైన కుమారుడిని తీసుకుని పరార్

(తెలంగాణ పత్రిక) 29 జనవరి



అక్రమ సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెట్టడమే కాదు.. కట్టుకున్న వాడిని కడతేర్చే స్థాయికి దిగజారుస్తున్నాయి. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలోని సీత్యాతండాలో బుధవారం వెలుగు చూసిన ఒక హత్యోదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మేనల్లుడితో ఉన్న వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని, ఏకంగా భర్తనే కిరాతకంగా చంపేసిందో భార్య. సీత్యాతండాకు చెందిన రమావత్ రవి(34)కి, లక్ష్మికి 11 ఏళ్ల క్రితం వివాహమైంది. రవి పీఏసీఎస్‌లో అటెండర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే రవి అక్క కుమారుడైన గణేశ్‌తో లక్ష్మి అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ విషయంలో దంపతుల మధ్య ఏడాది కాలంగా గొడవలు జరుగుతున్నాయి. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టి లక్ష్మిని అత్తారింటికి తీసుకొచ్చినా ఆమెలో మార్పు రాలేదు. పైగా తనకు అడ్డుగా ఉన్న భర్తను వదిలించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ నెల 27న ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, హైదరాబాద్‌లో పనిచేస్తున్న మేనల్లుడు గణేశ్‌ను లక్ష్మి ఇంటికి పిలిపించింది. ఆ రాత్రి రవి మద్యం మత్తులో ఉండగా, లక్ష్మి-గణేశ్ కలిసి అతడిపై దాడి చేసి హతమార్చారు. మరుసటి రోజు ఉదయం తలుపులు తీసి చూసిన రవి తల్లిదండ్రులకు కుమారుడు విగతజీవిగా కనిపించగా, కోడలు లక్ష్మి మాత్రం కనిపించలేదు. తనతో పాటు మానసిక దివ్యాంగుడైన చిన్న కుమారుడిని తీసుకుని ఆమె ప్రియుడితో పరారైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చుదాం





- బేటి బచావో బేటి పడావో "

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 29 తెలంగాణ పత్రిక:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చుదాం బేటీ బచావో బేటీ పడావో అంటూజయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వెంచరామి దగ్గరలోని పురేళ్ల గట్టు జాతర లోజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి సూచనలతో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం స్టాల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ ఇమామ్,ఎస్సై శ్రావణ్ కుమార్ అతిథులుగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. మహిళ సాధికారత కేంద్రం ఇన్ ఛార్జ్ మిషన్ కో ఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అవరోధం అని తెలిపారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు.జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజల చేత బాల్య వివాహ రహిత సమాజం కోసంప్రతిజ్ఞచేయించారు.జాతరలో దాదాపు 5 వేల మందికి పైగా అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో మహిళ సాధికారత సిబ్బంది మమత, సురేష్, పోలీస్ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లిమనం మారుదాం సమాజాన్ని మారుద్దాం"బాల్య వివాహ రహిత జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి ని తీర్చిదిద్దుదాం అంటూ నినాదాలు చేశారు.

# శంకరంపేట్ -ఏ పరిధిలోని మైసమ్మ గుడి వద్ద జూదం 7 గురు అరెస్ట్

- రూ.46,852 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 29 జనవరి



మెదక్ జిల్లా శంకరంపేట్ (ఏ) మండలం పరిధిలోని మైసమ్మ గుడి వద్ద జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 7 గురుని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ దాడి చేపట్టినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో మైసమ్మ గుడి సమీపంలో బొమ్మా బోరుసు (జూదం) ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 7 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.46,852 నగదు మరియు 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు బాసరం కృష్ణ, హట్కారి బాజీరావు, కాంచరీ సత్యం, కలల్లి సాయగౌడ్, పెద్దపర్వాణి సంగమేష్, అవులుదగిరి లింగం, అశేల్లి యాదగిరి గా పోలీసులు గుర్తించారు. వారిని శంకరంపేట్ (ఏ) పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# బంగారం ధర పెరగడంతో స్నాచింగ్‌లు ఎక్కువయ్యాయా

- క్లారిటీ ఇచ్చిన సజ్జనార్
- ఆ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టీకరణ
- సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి

(తెలంగాణ పత్రిక) 29 జనవరి



బంగారం ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. బంగారం ధరలు పెరిగినందున రాష్ట్రంలో అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్ నగరంలో మకాం వేశాయని, చైన్ స్నాచింగ్‌లు ఎక్కువయ్యాయని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధృవీకరించని వార్తలను నమ్మవద్దని, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయవద్దని సూచించారు. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. "నిశ్చింతగా ఉండండి. మీ భద్రత మా బాధ్యత" అని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా కొరడా: జూబ్లీహిల్స్ 'నీరూస్'కు తాళాలు

- అగ్నిమాపక నిబంధనలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా
- జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ నీరూస్ షోరూంను సీజ్ చేసిన అధికారులు
- నాంపల్లిలో మరో ఫర్నిచర్ షోరూంకు కూడా తాళం
- ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

(తెలంగాణ పత్రిక) 29 జనవరి



హైదరాబాద్ నగరంలో అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. ఇటీవల నాంపల్లిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన అధికారులు.. గురువారం జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ వస్త్ర దుకాణం 'నీరూస్' తో పాటు నాంపల్లిలోని మరో ఫర్నిచర్ షోరూంను సీజ్ చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని నీరూస్ షోరూంలో తనిఖీ చేయగా తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులతో పాటు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రూఫ్ షెడ్‌లో కూడా భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ లేకపోవడం, మంటలను ఆర్పే పరికరాలు సరిగా లేకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పై అంతస్తులను గోదాముగా, వస్త్రాల తయారీ కేంద్రంగా మార్చడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. వెంటనే షోరూంను సీజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులు నాంపల్లి స్టేషన్ రోడ్డులోని రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నిచర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఇటీవల ఐదుగురి మృతికి కారణమైన ప్రమాదం జరిగిన రోడ్డులోనే ఉన్నప్పటికీ ఈ షోరూంలో ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. ఆరు అంతస్తుల భవనంలో మెట్ల మార్గాన్ని కూడా మూసివేసి ఫర్నిచర్ నిల్వ ఉంచడం, కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడంతో ఈ షోరూంను కూడా సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ రెండు షోరూంల వద్ద 'ఫైర్ అన్ సేఫ్' బోర్డులను ఏర్పాటు చేసి, హైడ్రా ఫెన్సింగ్ వేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నగరంలో ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రజలను కోరారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 లేదా తన వాట్సాప్ నంబర్ 7207923085కు ఫొటోలు, వీడియోలతో సహా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.